సాక్షి 24|7
తూర్పుగోదావరి
గురువారం 31-8-2017



కాయ్ రాజా కాయ్



- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌ల జోరు
- లక్షల్లో కాస్తూ సై అంటే సై...
- 30వ డివిజన్ ఫలితంపై రెట్టింపు సంఖ్యలు
- అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న 'పోటీ'దారులు

కాకినాడ క్రైం :

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ముగియడంతో సెప్టెంబర్ ఒకటో తేదీన వెలువడే ఎన్నికల ఫలితాల కోసం ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల్లో విజయం కోసం అధికార టీడీపీ కోట్లాది రూపాయలను తృణప్రాయంగా ఖర్చు చేసింది. ఎన్నడూలేని రీతిలో ఎన్నికలకు రెండు రోజుల ముందే ఓటర్ స్లిప్పులతోపాటు డబ్బులు పంచి ఓటర్లను పలు ప్రలోభాలకు గురిచేశారు. మద్యాన్ని వరదలా పారించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పార్టీ అధినేత జగన్ పర్యటనతో రెట్టించిన ఉత్సాహంతో విజయం కోసం అహర్నిశలూ శ్రమించారు. అక్కడక్కడా కొన్ని సంఘటనలు జరిగినా మొత్తంమీద ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అభ్యర్థుల విజయంపై జోరుగా బెట్టింగులకు తెరదీశారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపుపై జోరుగా పందేలు కడుతున్నారు. వేల నుంచి లక్షల రూపాయల మేర పందాలు సాగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది.

ఆ డివిజన్ వైపే చూపంతా...

కాకినాడ డివిజన్ పరిధిలోని 30వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాదం బాలకృష్ణల మధ్య ఎన్నికల ఫలితంపై జోరుగా పందేలు సాగుతున్నాయి. ఇక్కడ అధికార పార్టీ అభ్యర్థి బాలకృష్ణ గెలుపు కోసం

- మిగతా 2లో▸

- గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారిది
- కూడికలు, తీసివేతల్లో అభ్యర్థులు

కాకినాడ : ఈవీఎంలలో నిక్షిప్తమైన కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ఓటర్ల తీర్పు మరో 24 గంటల్లో బయటకు రానుంది. పోలింగ్ ప్రక్రియ ముగియడంతో సెప్టెంబర్ 1వ తేదీన జరిగే కౌంటింగ్‌పైనే అందరి దృష్టి పడింది. 48 డివిజన్లకు సంబంధించి ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పోలింగ్ సరళి ఆధారంగా అభ్యర్థులు గెలుపు ఓటములపై కూడికలు, తీసివేతల్లో పడ్డారు. ఏ డివిజన్లలో ఎంత శాతం పోలైంది? ఆ డివిజన్లలో ఏ వర్గం ప్రతిస్పందన ఏమిటి? ఓటర్ నాడి ఎలా ఉంది? వంటి అంశాలపై అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ఉన్న అనుచరులు, ఇతర సిబ్బందిని కూడా ప్రజాస్పందనపై ఆరా తీయడంలో మునిగిపోయారు. ఓటింగ్ సరళి ఆధారంగా ఏ ప్రాంతంలో అనుకూలంగా ఉంటుంది? ఎక్కడ ప్రతికూలంగా ఉంటుంది? అనే అంశాలపై ఆరా తీస్తున్నారు.

ఎవరి ధీమా వారిది...

గెలుపుపై అభ్యర్థులు ధీమాగా కనిపిస్తున్నారు. పోలింగ్ సరళిని బట్టి తమకే అవకాశాలున్నాయంటే ... తమదే విజయమంటూ ప్రధాన రాజకీయ పక్షాలైన వైఎస్సార్ సీపీ, టీడీపీ అభ్యర్థులు ధీమా

- మిగతా 2లో▸



అనంత స్వామికి లక్షణంగా...

ఆలమూరులో గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని మట్టితో తయారు చేసిన అనంత పద్మనాభ స్వామిని రూ.ఐదు లక్షల కరెన్సీ కొత్తనోట్లతో అలంకరించి ఆలయ కమిటీ సభ్యులు తమ భక్తిని చాటుకున్నారు. ప్రతి ఏటా ఏదో ప్రత్యేకతను చాటుకున్న ఇక్కడి భక్తులు ఈ సారి ఏకంగా ఐదు లక్షల రూపాయలను అదీ కొత్త కరెన్సీతో అందంగా తీర్చిదిద్దడం చూపరులను ఆకట్టుకుంటోంది.

– ఆలమూరు

కౌంటింగ్ ఏర్పాట్లలో అధికారులు

సమీక్షించిన కమిషనర్

కాకినాడ : కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి జరిగే కౌంటింగ్ ప్రక్రియలపై అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి కమిషనర్ ఎస్.అలీమ్ బాషా బుధవారం సాయంత్రం రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై చర్చించి సూచనలు ఇచ్చారు. రంగరాయ వైద్య కళాశాల ఎగ్జామ్ హాలులో కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. 14 టేబుళ్లపై కౌంటింగ్ జరిగేలా సన్నాహాలు చేస్తున్నారు. డివిజన్లలోని బూత్‌ల వారీగా తొలిరౌండ్‌తో కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఇతర అంశాలపై అధికారులు చర్చిస్తున్నారు. కౌంటింగ్ ఫలితాలను ఎప్పటికప్పుడు విడుదల చేసే అంశంపై అధికారులు చర్చలు సాగిస్తున్నారు. 14 టేబుళ్లకు ముగ్గురు చొప్పున సిబ్బందితోపాటు మరికొంత మంది రిజర్వు సిబ్బందితో మొత్తం 44 మందిని ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటలోపు పూర్తికాగలదని అధికారులు భావిస్తున్నారు. ఆర్వోలతో జరిగిన సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ కార్యదర్శి సుధాకర్, మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ అలీమ్ బాషా

ముఖద్వార సుందర స్వాగతం

వినాయక చవిత ఉత్సవాల్లో భాగంగా స్థానిక కోనసీమ ముఖద్వారం వద్ద అమలాపురం రోడ్డులో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద విద్యుత్ దీపకాంతులు మిరుమిట్లు గొలుపుతున్నాయి. కోనసీమ ముఖద్వారం వద్ద నుంచి స్థానిక జెడ్పీబాలిక హైస్కూల్ వరకూ రెండు రోడ్ల మీద ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ ఆకట్టుకుంటోంది.. వీటిని చూడడానికే పరిసర ప్రాంతాల్లో నుంచి ప్రజలు తరలి వస్తున్నారు.

– రావులపాలెం

రావులపాలెం కోనసీమ ముఖద్వారం ప్రారంభంలో విద్యుత్ దీపాలంకరణ



'కార్పొరేషన్' తీర్పు...

24 గంటలే

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ సరళి కూడా తమకే అనుకూలంగా ఉందంటూ చెప్పుకొస్తున్నారు.

ఇంటెలిజెన్స్ నివేదికపై ఆరా...

- కార్పొరేషన్ ఎన్నికల్లో ఇంటెలిజెన్స్ నివేదికపై అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయనే అంశంపై ఇప్పటికే ఓ రిపోర్టును ఇంటెలిజెన్స్ విభాగం ప్రభుత్వానికి నివేదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఏ డివిజన్ ఏ పార్టీ ఖాతాలో వేశారనే అంశంపై అభ్యర్థులు ఆసక్తితో సమాచారాన్ని సేకరించే పనిలో పడ్డారు.

ఓటరు తీర్పు ఎటువైపు?

కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటరు ఎటువైపు మొగ్గారనే అంశంపై ఆసక్తి నెలకొంది. విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ, అధికార దుర్వినియోగం, ఓటర్లకు బెదిరింపులు, ప్రలోభాల నేపథ్యంలో వీరి నిర్ణయం ఎలా ఉంటుందనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొన్ని డివిజన్లలో చివరి మూడు రోజులుగా డబ్బుతోపాటు కానుకలు కూడా పంపిణీ చేశారు. ఏది ఏమైనా మరో 24 గంటల్లో రానున్న ఓటరు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

కాయ్ రాజా కాయ్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలంతా తిష్టవేసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని తరపున మాజీ ఎమ్మెల్యే, సిటీ కోఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, అభ్యర్థిని భర్త ఫ్రూటీకుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు.

అధినేతలంతా ఇక్కడే...

ఏడేళ్ల విరామం తర్వాత నిర్వహించిన కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందేందుకు అధికార టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయం కోసం పోరాడాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థుల విజయం కోసం సీఎం చంద్రబాబు నాయుడుతో సహా కేబినెట్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం నిర్వహించి విజయం కోసం సర్వశక్తులూ ఒడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులపాటు కాకినాడలో కార్పొరేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జ్వరంతో బాధపడుతున్నా, పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఒకరోజు కాకినాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీ విజయసాయి రెడ్డితో పలువురు వైఎస్సార్‌సీపీకి చెందిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. కాకినాడ కార్పొరేషన్‌పరిధిలో 50 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా విలీన పంచాయతీలపై కొంత మంది కోర్టుకు వెళ్లిన నేపథ్యంలో రెండు డివిజన్లను మినహాయించి 48 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించారు. గెలుపు అవకాశాలపై లెక్కలు వేసుకునే పనిలో అభ్యర్థులు నిమగ్నమై ఉన్నారు. పోలింగ్ సరళి, పోలైన ఓట్లు, ఏ వర్గం ఓట్లు తమకు అనుకూలంగా పడ్డాయి, ఎక్కడ వ్యతిరేకంగా ఓట్లు పడ్డాయనే విషయంపై అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. మరో రోజులో తేలే ఎన్నికల ఫలితాల కోసం ఇటు అభ్యర్థులతోపాటు అటు పార్టీశ్రేణులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ప్రమాద స్థాయికి చేరిన డొంకరాయి రిజర్వాయర్

రెండు గేట్లను ఎత్తి 9 వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల



గరిష్ట నీటి మట్టానికి చేరుకున్న డొంకరాయి రిజర్వాయర్

మోతుగూడెం (రంపచోడవరం) : సీలేరు కాంప్లెక్స్‌లోని నదీ పరీవాహక ప్రాంతంలో ఐదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో డొంకరాయి జలాశయం నీరు గరిష్ట నీటిమట్టం 1037 అడుగులకు చేరుకోవడంతో బుధవారం సాయంత్రం 6 గంటలకు మెయిన్ డ్యాం రెండు గేట్లను ఎత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడిచినట్లు మెకానికల్ డీఈ సత్యనారాయణ తెలిపారు. డొంకరాయికి ఎగువ ప్రాంతంలోని వాగుల ద్వారా జలాశయానికి ఇన్‌ఫ్లోఅధికంగా ఉండటంతో మరి కొన్ని గంటల్లో మరికొన్ని గేట్లను ఎత్తి 50వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దీంతో డొంకరాయి రిజర్వాయర్ లోతట్టు ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు, వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ పీవో చినబాబు తెలిపారు. డొంకరాయి రిజర్వాయర్‌తోపాటు ఫోర్‌బే, సీలేరు, బలిమెల, జోలాపుట్టు రిజర్వాయర్లు కూడా గరిష్ట నీటిమట్టానికి చేరువలో ఉన్నట్లు జెన్‌కో అధికారులు తెలిపారు. ప్రస్తుతం డొంకరాయి రిజర్వాయర్‌లో ఇన్‌ఫ్లో అధికంగా ఉండటంతో అక్కడ 25 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తూ 4 వేల క్యూసెక్కుల నీటిని పవర్ కెనాల్ ద్వారా ఫోర్ బే రిజర్వాయర్‌కు పంపుతున్నట్లు సీఈ మోహన్‌రావు తెలిపారు.

కబడ్డీ జిల్లా టోర్నమెంట్

విజేత మల్లాం



క్రీడాకారులను అభినందిస్తున్న శివనాథ్, అనుబాబు

పిఠాపురం రూరల్ : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మల్లాంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మల్లాం జట్టు విజేతగా నిలిచింది. రెండు రోజులపాటు హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో 30 జట్లు పాల్గొన్నాయి. విజేత జట్టుకు ఆదర్శ కాలేజీ కార్యదర్శి బుర్రా అనుబాబు రూ.8 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన తిమ్మాపురం జట్టుకు వైఎస్సార్‌సీపీ నేత, మల్లాం సర్పంచ్ కొప్పన శివనాథ్ రూ.5 వేలు అందజేశారు. తృతీయ బహుమతిని మామిడాల చక్రధర్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు రూ.3 వేలను అందించారు. బెస్ట్ రైడర్‌గా తిమ్మాపురానికి చెందిన లక్ష్మీనారాయణ, బెస్ట్ డిఫెండర్‌గా వేమవరానికి చెందిన శివను ఎంపిక చేసి జ్ఞాపికలతో సత్కరించారు.

కాకినాడలో మత్తు కలకలం

తీవ్ర అస్వస్థతతో జీజీహెచ్‌లో చేరిన ఇద్దరు యువకులు




ఎమర్జెన్సీవార్డులో చికిత్స పొందుతున్న కొర్ని శివరామకృష్ణ, అవిడి వెంకటేష్

కాకినాడ వైద్యం : యువత మత్తు పదార్థాల బారిన పడుతున్నారనే విషయాన్ని రుజువు చేసే సంఘటన బుధవారం కాకినాడలో చోటుచేసుకుంది. తీవ్ర అస్వస్థతతో ఉన్న ఇద్దరు యువకులను తల్లిదండ్రులు కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్చడం తీవ్ర కలకలంరేపింది. కాకినాడ పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక ప్రతాప్‌నగర్‌కు చెందిన కొర్ని శివరామకృష్ణ(19), అవిడి వెంకటేష్(20) పదో తరగతి వరకు చదివారు. పెయింట్ పనులు చేస్తున్నారు. వినాయక నవరాత్రుల్లో భాగంగా స్థానిక కరెంట్ ఆఫీసు సమీపంలో వినాయకుడిని ప్రతిష్ఠించి అక్కడే పూజలు చేస్తూ, రాత్రి సమయంలో పడుకుంటున్నారు. ఈనెల 27వ తేదీ తెల్లవారు జామున మూడు గంటలకు రోడ్డుపై హెలొపారిడాల్ డ్రగ్ బాటిల్ వీరికి దొరకగా సిరెంజీతో ఇద్దరూ ఇంజక్షన్ చేసుకున్నారు. మరుసటి రోజు 28వ తేదీన ఇద్దరికి కాళ్లు వంకర్లుపోవడం, చేయి లాగడం, మూతి వంకర్లు, విపరీతంగా నవ్వడం వంటి చర్యలకు పాల్పడుతున్న తమ పిల్లలను జీజీహెచ్‌కి తీసుకెళ్లి వైద్యం చేయించి ఇంటికి తీసుకొచ్చారు. ఇంటికి వచ్చిన తర్వాత నొప్పులు, వంకర్లు పోవడంతో పెయిన్ కిల్లర్ ట్యాబెట్లు ఇచ్చారు. నొప్పులు తగ్గకపోవడం, తీవ్ర అస్వస్థతకు గురవుతున్న పిల్లల పరిస్థితిని గమనించిన తల్లిదండ్రులు మరోసారి బుధవారం చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.రక్తాన్ని సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కి పంపించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్లే శరీర భాగాలు వంకర్లు పోతున్నాయని వైద్యులు ధ్రువీకరించారు. హెలొపారిడాల్ డ్రగ్ తీసుకోవడం వల్ల పెద్దగా మత్తు రాదని, దీంతో పాటూ వేరే మత్తునిచ్చే మత్తుపదార్థం తీసుకోవడం వల్లే ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు టూటౌన్ సీఐ మహమ్మద్ తెలిపారు.

బ్యాంక్‌ను మోసగించిన ముగ్గురికి జైలు

విశాఖ లీగల్ : తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో బ్యాంక్‌ను మోసగించిన ముగ్గురికి రెండు ఏళ్ల జైలు, రూ. 22 వేలు జరిమానా విధిస్తూ నగరంలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం–2 న్యాయమూర్తి జి.సత్యప్రభాకర్‌రావు బుధవారం తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా 3 నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆ తీర్పులో పేర్కొన్నారు. వివరాలు ఇలా వున్నాయి. మొదటి నిందితుడు పసర కొండ వెంకటరామ సుబ్రహ్మణ్యం గతంలో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు ఎస్‌బీఐలో బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేశారు. రెండో నిందితుడు సబ్బాల వీరవెంకట సత్యనారాయణ రెడ్డి, అతని భార్య గంగలక్ష్మి అనపర్తిలో వ్యాపారస్తులు. వీరు 2009–10 ప్రాంతంలో మిసర్స్ ఎంఆర్ సబ్బులు, డిటర్జంట్స్ పేరుతో కంపెనీ ప్రారంభించారు. బ్యాంకులో రుణ సదుపాయం పొందడానికి మరో ఇద్దరితో కలసి ఎస్‌బీఐ మేనేజర్‌ని సంప్రదించారు. రూ. 60 లక్షల బ్యాంకుకు హామీతో రూ. 7.5 లక్షల నగదు, రూ.3 లక్షల అప్పులు ఇవ్వడానికి మేనేజర్‌తో కుమ్మక్కయ్యారు. నిందితులు బ్యాంక్‌కు సమర్పించిన పత్రాలను మేనేజర్ పరిశీలించకుండా రూ.98 లక్షల 78 వేలు ముందస్తు అనుమతికి కుట్రపన్నారు. వీరి పన్నాగాన్ని పసిగట్టిన సీబీఐ అధికారులు 2012 జనవరి 31న కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితులపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 120బి, 420, అవినీతి నిరోధక చట్టం 13(1) (డి) కింద నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పుచెప్పారు.

స్టాఫ్‌నర్సు ఉద్యోగాల మెరిట్ లిస్ట్ విడుదల

తాడితోట (రాజమహేంద్రవరం) : జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి రాజమహేంద్రవరం పరిధిలోని ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 50 స్టాఫ్ నర్సు పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామని జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి ఎం.రమేష్ కిశోర్ తెలిపారు. 50 ఉద్యోగాలకు 2700 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వారి సమక్షంలో ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను eastgodavari.nic.in వెబ్ సైట్‌లో ఉంచామని తెలిపారు. ఈ జాబితాపై ఏవిధమైన అభ్యంతరాలున్నా సెప్టెంబర్ 2వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అభ్యర్థులు డీసీహెచ్‌ఎస్ రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.





ప్రియుడే యముడు..

ప్రేమ పేరుతో ఆ యువతీయువకులు దగ్గరయ్యారు. సహజీవనం చేస్తున్నారు. అయితే ఆర్థికపరమైన లావాదేవీల కారణంగా ఆ యువకుడు యువతిని హత్యచేశాడు. గుట్టు చప్పుడు కాకుండా ఆమె మృతదేహాన్ని బావిలో పడేసి తప్పించుకుందామనుకున్నాడు. పోలీసుల నుంచి మాత్రం తప్పించుకోలేకపోయాడు. రాజానగరం పోలీసు స్టేషన్ పరిధి కోలమూరులో జరిగిన ఈ సంఘటనలో అరెస్టయిన ముద్దాయిల వివరాలను బుధవారం రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి స్థానిక పోలీసు స్టేషన్ వద్ద విలేకర్లకు వెల్లడించారు.
– రాజానగరం

- కోలమూరులో యువతి హత్య కేసును శోధించిన పోలీసులు
- ప్రధాన నిందితుడు రాజస్థాన్ వాసి
- ఆర్థికపరమైన ఇబ్బందులే కారణం


హత్యకు గురైన పళ్లాల పద్మ


నిందితుడు విక్రమాదిత్య


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి, వెనుక పోలీసులతోపాటు నిందితులు

సిద్ధాంతిలా వచ్చి..

రాజస్థాన్‌కి చెందిన 29 ఏళ్ల యువకుడు మూడేళ్ల క్రితం సిద్ధాంతి మాదిరిగా తయారై కోలమూరు వచ్చాడు. అక్కడ చంద్రు సత్యనారాయణ దంపతులతో పరిచయం పెంచుకుని, వారికి అబ్బాయిలు లేకపోవడంతో వారికి కొడుకుగా మారి, వారి ఇంటి పేరు, అడ్రసుతో ఆధార్ కార్డును పొందాడు. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకుగా భావించిన ఆ దంపతులు అతడు చెప్పిన విక్రమాదిత్య పేరును నమ్మి ముద్దుగా ఆదిత్య అని పిలుచుకుంటున్నారు. సిద్ధాంతి వేషాన్ని తీసేసి స్థానికంగా దొరికే చిల్లరమల్లర పనులు చేసుకుంటూ కాలం గడుపుతున్న ఆదిత్య రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న రంపచోడవరానికి చెందిన పళ్లాల పద్మ(25)కు చేసిన రాంగ్ కాల్‌తో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడడం, అది క్రమేపీ ప్రేమగా మారడంతో ఎనిమిది నెలల క్రితం కోలమూరులోనే ఒక ఇల్లు తీసుకుని సహజీవనం చేయడం ప్రారంభించారు. ఇదే విషయాన్ని ఆమె ఆరు నెలల క్రితం ఆమె కుటుంబసభ్యులకు తెలిపింది.

ఆర్థికపరమైన తగాదాతో చంపేశాడు

సహజీవనం సాగిస్తున్న ఆదిత్య, పద్మల మధ్య తరచూ ఆర్థికపరమైన సమస్యలు వస్తుండేవి. ఈ క్రమంలో పద్మ అభద్రతాభానికిలోనై పెళ్లి విషయాన్ని ప్రస్తావిస్తూ వచ్చేది. దీంతో ఆమె తన చెప్పుచేతల్లో ఉండడం లేదని భావించిన ఆదిత్య ఈనెల 10న అదే ప్రాంతంలోని బొమ్మన కాలనీకి ఆమెతో సహా మరో ఇంటికి మకాం మార్చాడు. అయినా వారి మధ్య ఆర్థికపరమైన గొడవలు తొలగిపోలేదు. ఈనెల 16వ తేదీ సాయంత్రం కూడా అదేవిధంగా గొడవ పడిన సమయంలో ఆదిత్య కోపంతో పద్మను కొట్టడం, ఆమె స్పృహ తప్పిపడిపోవడం, వెంటనే ఆమె మెడలో ఉన్న చున్నీని తీసి, గొంతుకు బిగించాడు. చనిపోయిందని గ్రహించి, తన తండ్రిగా ఉన్న చంద్రు సత్యనారాయణ సహాయంతో ఆ మృతదేహాన్ని ఒక గోనె సంచెలో కట్టి, బొమ్మన కాలనీలోని పోతురాజు బావిలో విరిగిపోయిన సిమెంటు దిమ్మలు కట్టి పడేశాడు. ఐదు రోజులకు (ఈనెల 21) ఆ సంచె పైకి తేలడంతోపాటు దుర్వాసన రావడంతో వీఆర్వో నిర్మలకుమారి ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి, బావిలో సంచిలో కట్టి పడవేసిన యువతి మృతదేహాన్ని బయటకు తీశారు. గుర్తు తెలియని యువతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు పత్రికల్లో వచ్చిన వార్తలను ఆమె తల్లిదండ్రులు గుర్తించడంతో పరారీలో ఉన్న నిందితులు ఆదిత్య, సత్యనారాయణలను బుధవారం అరెస్టు చేసి, కోర్టు హాజరుపరిచామని అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి తెలిపారు.

ఆదిత్య పుట్టపూర్వోత్తరాలపై ఆరా..

ఈ హత్య కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న విక్రమాదిత్య రాజస్థాన్ నుంచి ఇక్కడికి రావడానికి గల కారణాలు, చంద్రు సత్యనారాయణ దంపతులను తల్లిదండ్రులుగా చెప్పుకుంటూ వారి అబ్బాయిగానే ఆధార్ కార్డుతోపాటు ఇతర సదుపాయాలు పొందడంలో ఉన్న మతలబుపై ఆరా తీస్తున్నామని అర్బన్ జిల్లా ఎస్పీ తెలిపారు. రాజస్థాన్‌కు తమ సిబ్బందిని పంపిస్తామన్నారు. ఈ కేసును శోధించి, నిందితులను పట్టుకోవడంలో అత్యంత చురుకుగా వ్యవహరించిన డీఎస్సీ కె.రమేష్‌బాబు, సీఐ వరప్రసాద్, రాజానగరం పోలీసులను ఆమె అభినందించారు.

ఉప్పుటేరులోకి దూకి యువతి గల్లంతు


నీలారాణి (ఫైల్)

కాకినాడ క్రైం : భర్త వేరొక యువతితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో జీవితంపై విరక్తితో ఓ వివాహిత ఉప్పుటేరులోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి గల్లంతైన సంఘటన కాకినాడలో చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడ ఏటిమొగ కొండబాబు కాలనీకి చెందిన బలగం ప్రసాద్‌తో అన్నమఘాటీసెంటర్‌కు చెందిన నీలారాణి (22)తో వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల బాబు ఉన్నాడు. ఏడాది కాలంగా భర్త ప్రసాద్ వేరొక యువతితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుండడంతో వీరిరువురి మధ్య కలహాలు తలెత్తాయి. దీంతో జీవితంపై విరక్తితో తన మూడేళ్ల బాబుని ఇంటి వద్ద విడిచిపెట్టి బుధవారం జగన్నాథపురం పాత వంతెనపై నుంచి ఉప్పుటేరులోకి దూకేసింది. ప్రయాణికులు గమనించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వేటగాళ్ల సాయంతో పోలీసులు యువతి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి దాటినా ఎటువంటి ఆచూకీ లభించలేదని వన్‌టౌన్ సీఐ ఏఎస్ రావు తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీ : సైకిలిస్టు మృతి


మృతి చెందిన గుబ్బాలు

సింగంపల్లి (రంగంపేట) : ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బుధవారం ఉదయం స్థానిక పొలం పనులు పూర్తి చేసుకుని సైకిల్‌పై వస్తున్న రాయుడు గుబ్బాలు(50)ను వెనుక నుంచి రాజమహేంద్రవరం నుంచి గొల్లలమామిడాడ వెళ్లే ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టింది. క్షతగాత్రుడైన గుబ్బాలును రాజమహేంద్రవరం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అతడిని పరీక్షించిన డాక్టర్లు అప్పటికే చనిపోయినట్టు ధ్రువీకరించారని మృతుడు కుమారుడు రాధాకృష్ణ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై వి.సూర్యప్రసాద్ చెప్పారు.

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

అడిషనల్ ఎస్పీ నయీం అస్మీ


పట్టుబడ్డ గంజాయి, నిందితులను విలేకర్లకు చూపుతున్న అడిషనల్ ఎస్పీ నయీం అస్మీ

వై.రామవరం (రంపచోడవరం) : గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం బిగిస్తామని రంపచోడవరం అడిషనల్ ఎస్పీ నయీం అస్మీ అన్నారు. మండలంలోని చీడిపాకలు గ్రామ సమీపంలో బుధవారం 900 కేజీల గంజాయితో 12 మంది నిందితులను అరెస్ట్ చేసిన సంఘటనపై ఆయన స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిందితులు ఉపయోగించిన మూడు మోటారుబైక్‌లను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ గంజాయి ఇక్కడ కొనుగోలు విలువ రూ.27 లక్షలు కాగా, మార్కెట్లో సుమారు 90 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ గంజాయిని మైదాన ప్రాంతానికి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. నిందితులు విశాఖ జిల్లాకు చెందిన మడకం గోపాలకృష్ణ, పోతురాజు చల్లారావు, తెడ్ల రమేష్‌బాబు, గమ్మెల సన్యాసి, కొర్రా గోపాల్, పోతురాజు ధారబాబు, బైసెట్టి బాబూజి, వై.రామవరం మండలం పాతకోట పంచాయతీకు చెందిన కొర్ర సుబ్బారావు, కొర్ర అప్పారావు, కిలో రాజు, కిలో రాము, వై.రామవరం గ్రామానికి చెందిన మడకం అప్పన్నదొరలపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. గురువారం వీరందరినీ జ్యుడీషియల్ కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. ఈ దాడిలో సీఐ మురళీకృష్ణతోపాటు వై.రామవరం ఎస్సై ఎన్.సతీష్‌బాబు, అడ్డతీగల ఎస్సై గణేష్‌కుమార్, వై.రామవరం, అడ్డతీగల పోలీసు స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారన్నారు.

హోల్‌సేల్ టీ పొడి షాపులపై 'ఫుడ్' అధికారుల దాడి


వివరాలను నమోదు చేస్తున్న అధికారులు

కాకినాడ క్రైం: కాకినాడ నగర పరిధిలోని పలు హోల్‌సేల్ టీ, కాఫీ పొడి దుకాణాలపై బుధవారం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.సత్యనారాయణ దాడులు నిర్వహించారు. మెజిస్టిక్ వీధిలో ఉన్న బొంబాయి హోల్‌సేల్ టీ, కాఫీ పొడి దుకాణాలపై దాడులు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. లూజు టీపొడి, నిబంధనల ప్రకారం లేబుల్స్ లేకపోవడాన్ని గుర్తించినట్టు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా లేకుండా డబ్బాల్లో ఉంచిన టీ పొడిని టెస్ట్ కోసం స్వాధీనం చేసుకున్నామన్నారు. లూజు టీపొడిలో చెత్త, ఇనుప రజన్ కలిసే అవకాశం అధికంగా ఉందని, వీటి నిర్ధారణ కోసం శాంపిల్ తీసుకుని హైదరాబాద్ ల్యాబ్‌కి పంపిస్తున్నట్టు తెలిపారు. లూజు టీ పొడి రిపోర్టు వచ్చే వరకూ టీపొడి విక్రయాలు జరపరాదని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వై.పాండురంగారావు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

- వంతెనను ఢీకొట్టిన ఖాళీ గ్యాస్ సిలిండర్ల వ్యాన్
- హైవేపై వేమగిరి జంక్షన్‌లో ఘటన


వేమగిరి పోలీస్ అవుట్ పోస్టు వద్ద ఉంచిన గ్యాస్ సిలిండర్లు

కడియం : వేమగిరి హైవేపై బుధవారం అర్ధరాత్రి 2.30 సమయంలో ఖాళీ గ్యాస్ సిలిండర్ల వ్యాన్ వంతెన రెయిలింగ్‌ను ఢీకొట్టింది. స్థానికుల కథనం ప్రకారం.. రాజమహేంద్రవరం వైపు నుంచి ఇండేన్ ఖాళీ గ్యాస్ సిలెండర్ల లోడు వ్యాన్ రావులపాలెం వైపు వస్తోంది. వేమగిరి హైవేపై నాలుగు రోడ్ల జంక్షన్ వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి వంతెన రెయిలింగ్‌ను ఢీకొట్టింది. దీంతో రెయిలింగ్‌తోపాటు, వ్యాన్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైపోయింది. అందులోని గ్యాస్ సిలిండర్లన్నీ నాలుగు రోడ్ల జంక్షన్‌లో పడిపోయి చెల్లాచెదురయ్యాయి. కొన్ని కాకినాడ కాలువలో పడిపోయాయి. దీంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. ఈలోపు అక్కడికి చేరుకున్న పోలీసు సిబ్బంది సిలిండర్లను పోలీస్ అవుట్‌పోస్టు వద్దకు చేర్చారు. వ్యాన్‌ను హైవే పక్కకు చేర్చారు. కాగా వ్యాన్‌లో డ్రైవర్, క్లీనర్లు ఉన్నా వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కాగా వ్యాన్ వైజాగ్ నుంచి కడప వెళుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు.

అయ్యో! పోలీసు..

- సముద్ర కెరటాల ఉద్ధృతికి ఒరిగిన బోటు
- సముద్రంలో పడిన ఐదుగురు మత్స్యకారులు
- ఒకరు మృతి, ఇద్దరుకు స్వల్పగాయాలు


మృతి చెందిన పోలీసు


ప్రమాదానికి కారణమైన బోటు


పోలీసు(ఫైల్)

కొత్తపల్లి : సముద్ర కెరటాల ఉద్ధృతికి వేటకు వెళుతున్న మత్స్యకారుల బోటు ఒరిగి అందులో ఉన్న ఐదుగురు మత్స్యకారులు సముద్రంలో పడ్డారు. వారిలో ఒకరు మృతి చెందగా, ఇద్దరుకు స్వల్పగాయాలయ్యాయి. బుధవారం కొత్తపల్లి మండలం అమినాబాద్‌లో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలివీ.. అమినాబాద్ గ్రామానికి చెందిన సూరాడ రాంబాబు బోటులో సోదే కాశియ్య, మల్లె దేవుడు, దైలపల్లి గంగరాజు, చొక్కా తాతీలు, కోడా పోలీసు(60)లు తెల్లవారుజామున ఆరు గంటలకు అమినాబాద్ తీరం నుంచి బోటుపై వేటకు వెళ్లేందుకు బయలుదేరారు. సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడడంతో ఒక్కసారిగా బోటు ఓ వైపునకు ఒరిగిపోయింది. దీంతో ఆ ఐదుగురు సముద్రంలో పడిపోగా కోడా పోలీసు కొంత సేపటికే మృతి చెందగా, సోదే కాశియ్యకు మాదేపల్లి దేవుడుకు స్వల్పంగా గాయాలయ్యాయి. మృతుడు పోలీసుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. తన మృతితో అమినాబాద్ విషాదచాయలు అలుముకున్నాయి. దీనిపై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

యువ కళాకారులకు ఉపకార వేతనాలు

బిక్కవోలు (అనపర్తి) :

దేశీయ సాంస్కృతిక కళారంగాల్లో ప్రావీణ్యం సంపాదించేందుకు ఆయా రంగాల కోర్సుల్లో రాణిస్తున్న యువ కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అనే పథకం అందుబాటులో ఉంది. భారతదేశంలో సంప్రదాయ సంగీతం, నృత్యం, నాటకం, ముఖాభినయం, దృశ్యకళ, జానపద కళ, సంప్రదాయ దేశవాళీ కళ, లైట్ క్లాసికల్ సంగీత రంగంలో యువ కళాకారులకు ఉన్నత శిక్షణ కోసం ఈ ఉపకార వేతానాలను కేంద్రం ఏటా అందిస్తోంది. 2017–2018 సంవత్సరానికి గాను అర్హులైన కళాకారుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

నెలకు రూ.ఐదు వేలు ప్రోత్సాహం

స్కీమ్ ఫర్ స్కాలర్ షిప్ టు యంగ్ ఆర్టిస్ట్ ఇన్ డిఫరెంట్ కల్చర్ ఫీల్డ్ పథకానికి ఎంపికైన విద్యార్థికి తను ఉండడానికి అయ్యే ఖర్చులకు, ప్రయాణికులకు, పుస్తకాలకు కళావస్తువులు లేదా ఇతర పరికరాలకు, ట్యూషన్ /శిక్షణ కోసం నెలకు రూ.ఐదు వేలు చొప్పన ఉపకార వేతనం అందిస్తారు. ఉపకార వేతన వ్యవధి రెండేళ్ల పాటు నగదు ప్రోత్సాహకం చెల్లిస్తారు. ప్రతిసారీ శిక్షణ స్వభావాన్ని విద్యార్థి పూర్వ శిక్షణ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని నిర్ణయిస్తారు. సాధారణంగా అది ఒక గురువు/ మాస్టర్ కింద లేదా గుర్తింపు పొందిన సంస్థలో శిక్షణ పొందుతూ ఉండాలి.

వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సినవి

విద్యార్హతకు సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్లు లేని పక్షంలో సెల్ఫ్ అటెస్టేషన్ కాపీ ఆఫ్ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్(డిగ్రీ డిప్లమో మొదలైనవి), పుట్టిన తేదీ ధ్రువీకరణ కోసం ఎస్ఎస్‌సీ తత్సమాన ఉత్తీర్ణత పత్రం, అభ్యర్థి ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, చిత్రలేఖనం వంటి కోర్సుల కోసం దరఖాస్తు చేసుకునే వారు విజువల్ ఆర్ట్‌లో బీఎఫ్ఏ/తత్సమాన కోర్సులు చేసి ఉండాలి. ఈ సర్టిఫికెట్‌తో పాటు సెల్ఫ్ అటెస్టేషన్ కాపీలే జతచేయాలి. మరిన్ని వివరాలకు ఇండియా కల్చర్ వెబ్‌సైట్ విజిట్ చేయాలి.

ఉపకార వేతనాలు ప్రదానం చేసే కళారంగాలు

- **భారతీయ సంప్రదాయ సంగీతం :** సంప్రదాయ హిందుస్థానీ సంగీతం(గాత్రం, వాయిద్యం), సంప్రదాయ కర్ణాటక సంగీతం (గాత్రం, వాయిద్యం మొదలైనవి).
- భరతనాట్యం, కథక్, కూచిపూడి, కథాకళి, మోహినీ అటం, ఒడెస్సీ నృత్యం, సంగీతం, మణిపురి నృత్యం, సంగీతం, తంగ్తా, గౌడియా నృత్యం, ఛౌనత్యం, సంగీత శాస్త్రీయ నృత్యం.
- నాటిక కళలో ఏదైనా ప్రత్యేక విషయంలో నటన, దర్శకత్వం లాంటి వాటికి ఇస్తారు. కానీ నాటిక రచన పరిశోధనలు మినహాయించారు.
- ముఖాభినయం, లేఖాచిత్రాలు, శిల్పకళ, చిత్రలేఖనం, సృజనాత్మక చాయ చిత్రకళ, మృణ్మయ కళ అండ్ పింగాణీ మొదలైనవి, తుమ్రి, ద్రదా, తప్పా, కవాలి, గజల్, లైట్ క్లాసికల్, సంగీత ఆధారిత కర్ణాటక శైలి మొదలైనవి.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇలా

అర్హులైన కళకారులు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధికారక వైబ్‌సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇండియా కల్చర్‌గవ్‌ఇన్‌లో లాగిన్ అవ్వాలి. కనిపించే స్క్రీన్ ఎడమభాగంలో లాగిన్ అవ్వాలి. ఎంఓసీ స్కీమ్ అప్లికేషన్ వద్ద క్లిక్ చేయాలి. అప్పుడు కల్చర్‌టీమ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎస్ఎంఎస్) అనే విండో ఓపెన్ అవుతుంది. అక్కడ న్యూ యూజర్ కాలం క్లిక్ చేయాలి. వెంటనే వ్యక్తిగత రిజిస్ట్రేషన్ ఫారం ఓపెన్ అవుతుంది. అక్కడ పర్సనల్ డిటేల్స్ కాంట్రాక్ట్ డిటేల్స్, బ్యాంకు డిటేల్స్ నమోదు చేయాలి. ఫొటో, ధ్రువీకరణ పత్రాలు రిజిస్ట్రేషన్‌తో పాటు అప్‌డేట్ చేయాలి.

అభ్యర్థి అర్హతలు

- అభ్యర్థి భారత సంతతికి చెందిన వారై ఉండాలి. వయో పరిమితి 18 నుంచి 25 ఏళ్ల లోపు (2017 ఏప్రిల్ 1 నాటికి)ఉండాలి.
- అభ్యర్థి తీసుకుంటున్న శిక్షణకు సంబంధించిన విద్యార్హత కలిగి ఉండాలి.
- ప్రాథమిక దశలో శిక్షణ తీసుకునే వారు ఈ ఉపకార వేతనాలకు అనర్హులు. అభ్యర్థి ఐదేళ్ల పాటు గుర్తింపు పొందిన శిక్షణ సంస్థలో ఆయా కళలను అభ్యసించి ఉండాలి. ఆ కళలకు సంబంధించిన పరిజ్ఞానం ఉండాలి.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	9,000 – 9,400
కొత్త కొబ్బరి (రెండో రకం)	8,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	5,500
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,800 – 8,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	8,000 – 8,300
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,180
ఒక కిలో	160

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు: ఉచిత గదులు, రూ.50 గదులు, రూ.100 గదులు, రూ.500 గదులేవీ ఖాళీగా లేవు.

సేవలు : సహస్రదీపాలంకరణ సేవ 250, వసంతోత్సవం 150, ఆర్జిత బ్రహ్మోత్సవం 200 ఖాళీలు ఉన్నాయి.

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్


వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	620	46–47 ,,	380
25 ,,	520	50 ,,	370
30 ,,	450	51–60 ,,	340
32 ,,	430	63–70 ,,	320
40 ,,	420	73–80 ,,	290
42 ,,	400	83–90 ,,	270
43–45 ,,	390	93–100 ,,	250

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	450
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళీ (ఎరుపు)	300	600

అన్నవరం సమాచారం



అన్నవరం : సత్యదేవుని ఆలయానికి గురువారం వచ్చే భక్తులకు స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50, ఇతర సత్రాలలో 100 గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని బుధవారం నాలుగు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 466 జరిగాయి. 11 మంది భక్తులు స్వామివారి నిత్య కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ 20,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.ఐదు లక్షలు ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999

రిసప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పెసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 30.9°/ కనిష్టం : 25.5°

నేడు : ఓ మోస్తరు గాలులతో పలు చోట్ల వానలు కురవొచ్చు. మధ్యాహ్నం ఉక్కపోత ఉండవచ్చు. గరిష్టం : 33డి. కనిష్టం : 26 డి.

రేపు : పలుచోట్ల వర్షం పడవచ్చు. ఆకాశం మేఘావృతమవుతుంది. ఉదయం నుంచి తేలికపాటి గాలులు వీస్తాయి. గరిష్టం : 32 డి. కనిష్టం : 25 డి.

శనివారం : పలు ప్రాంతాల్లో తేలికపాటి వానలు కురవవచ్చు. ఉదయం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండొచ్చు. గరిష్టం : 31 డి. కనిష్టం : 25 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయులుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009


స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

సాక్షి
మన రాజమహేంద్రవరం సిటీ
5 తూర్పుగోదావరి | గురువారం | ఆగస్టు | 31 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745



మద్యం షాపులపై నిరసన సెగలు

- చురుగ్గా దుకాణాల ఏర్పాటు
- నిబంధనలకు నీళ్లు
- మహిళల ఆందోళనలు



చురుగ్గా జరుగుతున్న బ్రాందీషాపు నిర్మాణ పనులు



బ్రాందీ షాపును తరలించాలని ఆందోళన చేస్తున్న ఐద్వా నాయకులు, మహిళలు (ఫైల్)

రాజమహేంద్రవరం క్రైం :

ప్రజల నుంచి నిరసనలు వస్తున్నా మద్యంషాపుల ఏర్పాటును ప్రభుత్వం మానలేదు. గతేడాది మంజూరు చేసిన లైసెన్సులు ఈ ఏడాది జూన్ 30 తేదీతో ముగియడంతో కొత్త షాపుల లైసెన్సులను జూలై ఒకటో తేదీ నుంచి ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే కొన్ని ప్రాంతాలలో ఎక్సైజ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సులు మంజూరు చేయడంతో స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. జిల్లావ్యాప్తంగా 534 బ్రాందీ షాపులకు, 42 బార్లు, స్టార్ హోటళ్లకు లైసెన్సులు మంజూరు చేశారు. కొన్ని ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా గుడి, బడి, హాస్పటల్స్ చూడకుండా ఎక్సైజ్ అధికారులు లైసెన్సులు ఇవ్వడంతో వివాదాలు చోటు చేసుకుంటున్నాయి.

నిబంధనలకు నీళ్లు

నిబంధనల ప్రకారం దేవాలయాలు, పాఠశాలలు, హాస్పటళ్లు, జాతీయ నాయకుల విగ్రహాలకు 100 మీటర్ల దూరంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయాలి. అక్కడి స్థానికుల అనుమతి కూడా తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ బ్రాందీ షాపుల యజమానులు మాత్రం స్థానికుల నుంచి అనుమతి తీసుకోకుండానే షాపులు ఏర్పాటు చేస్తున్నారు. స్థానికుల సంతకాలు ఫోర్జరీ చేసి వారి అనుమతి ఉందని ఎక్సైజ్ అధికారులను నమ్మిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు క్షేత్ర స్థాయిలో ఎంక్వేరీ చేయకుండానే బ్రాందీ షాపులకు లైసెన్సులు మంజూరు చేస్తున్నారు.

నగరంలో వివాదాలు

నగరంలో జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభమైన బ్రాందీ షాపుల ఏర్పాటులో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆనాల వెంకట అప్పారావు రోడ్డులోని కోదండ రామ దేవాలయం వద్ద బ్రాందీ షాపు ఏర్పాటు చేయవద్దంటూ స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా అక్కడ బ్రాందీ షాపు కొనసాగుతోంది. రాజేంద్రనగర్‌లో ఉమెన్స్ కాలేజీ, విద్యాసంస్థలు, హాస్పటళ్లు, టీటీడీ కళ్యాణ మండపం, చర్చి, జనవాసాలు ఉండే ప్రాంతంలో బ్రాందీ షాపును ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీనిపై పునఃపరిశీలిస్తామని ఎక్సైజ్ అధికారులు హామీ ఇచ్చారు.

కొత్త వివాదం

ప్రస్తుతం కొత్త వివాదం మొదలైంది. గోరక్షణపేట వద్ద అల్లూరి సీతారామరాజు, పడాల రామారావు విగ్రహాలు ఉండే ప్రాంతంలో బ్రాందీ షాపు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో మురికివాడలు ఎక్కువగా ఉన్నాయి. వీటితో పాటు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు నిత్యం అనేక ప్రాంతాల నుంచి బస్సులు వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో బ్రాందీ షాపు ఏర్పాటు చేయవద్దంటూ స్థానికులు, ఐద్వా నాయకులు నిరసన తెలుపుతున్నారు. కానీ బ్రాందీ షాపు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఆ బ్రాందీ షాపునకు అనుమతి లేదు

గోరక్షణ పేటలో ఏర్పాటు చేస్తున్న బ్రాందీ షాపునకు అనుమతి లేదు. అక్కడ ఎవరో నిర్మాణాలు చేసుకుంటే నాకు సంబంధం లేదు. ప్రస్తుతం అక్కడ ఏ విధమైన బ్రాందీ షాపునకు అనుమతి ఇవ్వలేదు. అనుమతి ఇవ్వలేదని షాపు గురించి నేను మాట్లాడలేను.

– ఎన్.సుర్జీత్ సింగ్, రాజమహేంద్రవరం రేంజ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్.

నేటితో ముగియనున్న 'అందరికీ ఇళ్లు' పథకం

కంబాలచెరువు : అందరికీ ఇళ్లు పథకంలో లబ్ధిదారులందరూ తమ డీడీలను గురువారం సాయంత్రంలోగా అందజేయాలని కమిషనర్ విజయరామరాజు బుధవారం తెలిపారు. నగరంలో 4,200 మందిని ఎంపిక చేశామన్నారు. మూడురకాల పథకాల్లో లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశామన్నారు. ఇంకా కొందరు డీడీలు అందజేయాల్సి ఉందన్నారు. డీడీలను కమిషనర్, రాజమహేంద్రవరం పేరు మీద తీయాలన్నారు. వాటిని డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్‌కు అందజేయాలన్నారు.

పీజీ విద్యార్థులకు ఫీజుల పెంపు సరికాదు

కంబాలచెరువు : ఆర్ట్స్ కళాశాలలో పీజీ విద్యార్థులకు ఫీజులు పెంచడం సరికాదని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ టి.అశోక్‌కు వినతిపత్రం అందజేసినట్టు ఆ సంఘం కార్యదర్శి జయచంద్ర బుధవారం తెలిపారు. పేద విద్యార్థులపై ఫీజులు పెంచి వారిని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనుచేస్తున్నారన్నారు. కనీస వసతులు, ప్రయోగశాలలు లేకుండా బోధన జరుగుతోందన్నారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను ఏబీవీపీ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో అంజిబాబు, మురళి, కిరణ్, మహేష్, రేఖ, భారత్ స్వామి పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

కోటగుమ్మం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. డివిజన్ అధికారుల, మండల అధికారులు ముందస్తు అనుమతి లేకుండా వేరే ప్రాంతాలకు వెళ్లరాదని ఆదేశించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల వల్ల గోదావరిలో నీటిమట్టం పెరుగుతుందన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...

భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు



రాజమహేంద్రవరం కల్చరల్ : గణనాథుని చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం నాళం భీమకాజు వీధిలోని శ్రీసిద్ధి లక్ష్మీగణపతి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా గణపతి కల్యాణం వైభవంగా జరిగింది. స్వామికి ఉండ్రాళ్లతో నైవేద్యం సమర్పించారు. గోకవరం బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి గరిక, గులాబీపూలతో పూజలు చేశారు. ఆర్యాపురం సత్యనారాయణస్వామి ఆలయం పక్కసందులో ఏర్పాటు చేసిన భారీ గణపతి విగ్రహానికి బిల్వదళాలతో, గరికతో పూజలు చేశారు.

కనీస పింఛన్ రూ.6,500కు పెంచాలి

దేవీచౌక్ : కనీస పింఛన్‌ను రూ.6,500కు పెంచాలని డిమాండ్ చేస్తూ పింఛన్ దారులు బుధవారం స్థానిక పీఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించారు. 40 ఏళ్ల పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి కనీస పింఛన్ రూ.1000 మాత్రమే లభించడం శోచనీయమన్నారు. పింఛన్ పెంచుతామని ఎన్నికలకు ముందు నరేంద్ర మోదీ ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. పి.వెంకటేశ్వరరావు, పుల్లారావు, మూర్తి సోమేశ్వరరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



పీఎఫ్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న పింఛన్‌దారులు

తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం

తాడితోట : 14వ డివిజన్ శారదా నగర్‌లో తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభించారు. కార్పొరేటర్ ఈతకోటి బాపన సుధారాణి బుధవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.23లక్షలతో ఈ పనులు చేపట్టినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఈ అరుణ్ దేవ్, వాటర్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్, కాంట్రాక్టర్, వార్డు పెద్దలు చెల్లుబోయిన సూర్యనారాయణ (ఓఎన్‌జీసీ), పెంకే సురేష్, నక్కా రాజశేఖర్ పాల్గొన్నారు.



పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బాపన సుధారాణి

ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ ఉత్సవం

- రేపటి నుంచి 15వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహణ
- వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు పోటీలు



ఎస్ఎస్ఏ కార్యాలయం



విజయవంతం చేయాలి..

విద్యార్థుల్లో స్వచ్ఛ ఉత్సవంపై అవగాహన కల్పించి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలి. ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు ఎంఈవోలకు ఆదేశాలు జారీ చేశాం.

– మేకా శేషగిరి, పీఓ, ఎస్ఎస్ఏ.

పక్షం రోజుల ప్రణాళిక ఇలా..

- 1వ తేదీ.. 'స్వచ్ఛ విద్యాలయం'పై మండల స్థాయిలో జెడ్పీటీసీ/ఎంపీపీ/ఎంపీడీవో/తహసీల్దార్/ఎంఈవో/కాంప్లెక్స్ హెచ్ఎంలు పాఠశాల హెచ్ఎంలతో అవగాహన సదస్సు నిర్వహించాలి.
- 4వ తేదీ.. పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు/ఎస్ఎంసీ చైర్మన్, ఎస్ఎంసీ సభ్యులచే ఏఎన్ఎం, అంగన్‌వాడీ వర్కర్, మహిళా సభ్యులచే అవగాహన కల్పించడం, ర్యాలీ ఏర్పాటు చేయడం.
- 5వ తేదీ.. వన మహోత్సవ నిర్వహణలో భాగంగా మొక్కలు నాటడం, మొక్కల వల్ల ఉపయోగాలు విద్యార్థులకు వివరించడం, నాటిన మొక్కల దత్తత కార్యక్రమం చేపట్టడం.
- 6వ తేదీ.. పాఠశాలల్లో ఉపయోగపడని ఫైల్స్, పాడైన ఫర్నీచర్, పరికరాలు, సామగ్రి వంటి వాటిని పాఠశాల నుంచి తొలగించడం.
- 7వ తేదీ.. పాఠశాలను, తరగతి గదులను అలంకరించడం, పాఠశాల రికార్డులు, పిల్లల పుస్తకాలకు అట్టలు వేసుకునే కార్యక్రమం.
- 8వ తేదీ... పాఠశాల స్థాయిలో పిల్లలకు స్వచ్ఛ విద్యాలయంపై వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, వక్తృత్వం, ఆటల, పాటల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శనకు బహుమతులు ఇవ్వడం.
- 11వ తేదీ.. పాఠశాల స్థాయిలోని విజేతలకు కాంప్లెక్స్ స్థాయిలో పోటీల నిర్వహణ, బహుమతి ప్రదానం.
- 12వ తేదీ.. విద్యాలయ ప్రాంగణంలో ఉన్న టాయిలెట్లను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చుకోవడం. రన్నింగ్ వాటర్ సదుపాయం లేనిచోట దాతల సహకారంతో ఏర్పాటు చేయడం.
- 13వ తేదీ.. కాంప్లెక్స్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రదానం.
- 14వ తేదీ.. విద్యాలయంలో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాల ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేయడం, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం.
- 15వ తేదీ.. మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీల నిర్వహణ, బహుమతి ప్రదానం.

రాయవరం (మండపేట) : విద్యాలయాల్లోనే దేశ భవిష్యత్ నిర్మితమౌతుందన్న విషయం అందరికీ తెలిసిందే. అటువంటి విద్యాలయాల్లో స్వచ్ఛతను ఒక జీవన నైపుణ్యంగా మార్చేందుకు, స్వచ్ఛతపై నిరంతర సేవా భావ స్ఫూర్తిని నింపేందుకు 'స్వచ్ఛ పక్వాడా' కార్యక్రమాన్ని వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, సర్వశిక్షాభియాన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని 15 రోజులు పాటు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

పాఠశాలల్లో..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ఈ స్వచ్ఛత ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ప్రతిజ్ఞ, ఆరు రకాల పాటలు, పాఠశాలల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల వివరాలు అన్ని పాఠశాలలకు అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా వన మహోత్సవం, పరిశుభ్రత, దాతల సహకారంతో నీటి సదుపాయం కల్పించేలా హెచ్ఎంలు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

పరిశుభ్రతపై అవగాహన..

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు పాఠశాల నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన స్వచ్ఛ ఉత్సవాల కార్యక్రమాల నివేదికలు, ఫొటోలు ఎస్ఎస్ఏ పీవోకు పంపించాల్సి ఉంటుంది.

విద్యార్థుల్లో సేవాగుణం పెరగాలి

- నన్నయ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ అశోక్
- ఉత్సాహంగా ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్



పరుగు పోటీలో పాల్గొన్న వలంటీర్లు

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం) : విద్యార్థులలో దేశాభిమానంతో పాటు సేవాగుణం కూడా ఉండాలని, అప్పుడే దేశప్రగతిలో భాగస్వాములు కావడంతో పాటు వారి లక్ష్యసాధనలో ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారని ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి.అశోక్ విద్యార్థులకు సూచించారు. యూనివర్సిటీలో ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్‌ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉభయ గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అవగాహన కలిగిస్తూ దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలన్నారు. అనంతరం వలంటీర్లకు ఎంపిక బృందం ఆధ్వర్యంలో శారీరక, కళలు, సాహిత్యాలలో పోటీలు జరిగాయి. బాలురలో 160 నుంచి 175 సెం.మీ., బాలికలలో 150 నుండి 165 సెం.మీ., ఎత్తుతోపాటు 10 నిముషాల వ్యవధిలో ఒకటిన్నర కిలో మీటర్లు పరుగు తీసిన వారిని ఎంపిక చేశారు. 20 నిమిషాల పాటు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ ఎంపికలో ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యమిచ్చారు. ఈ ఎంపికలకు ఉభయ గోదావరి జిల్లాల నుంచి 192 మంది వలంటీర్లు హాజరు కాగా వారిలో 12 మందిని ఎంపిక చేశారు. వీరిని ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ శిక్షణకు పంపిస్తామని, అక్కడ నుంచి ఆరుగురిని పూర్తి స్థాయిలో ఎంపిక చేస్తారని ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఆర్.గోకుల్‌కృష్ణన్, రాష్ట్ర, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు పి.రామచంద్రరావు, డాక్టర్ వెంకటకృష్ణారావు తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.కిరణ్‌చంద్ర, డాక్టర్ వరహాలదొర, డాక్టర్ పీఎల్ నారాయణ, డాక్టర్ ఆర్.జానకిరామ్, రాజేంద్రప్రసాద్, అనుబంధ కళాశాలలకు చెందిన పీఓలు పాల్గొన్నారు.

అన్‌ట్రైన్డ్ టీచర్లకు ఊరట

త్వరలో డీఎడ్, బీఎడ్ తత్సమాన సర్టిఫికెట్లు

అమలాపురం టౌన్ : బీఎడ్, డీఎడ్ లేని (అన్ ట్రైన్డ్) టీచర్లకు వాటికి సమానంగా సర్టిఫికెట్లు అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సదవకాశాన్ని ఆ తరహా టీచర్లు సద్వినియోగం చేసుకోవాలని అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీ నాయుడు అన్నారు. ఈ నిర్ణయం అన్ ట్రైన్డ్ టీచర్లకు ఎంతో ఊరటనివ్వనుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక విద్యానిధి స్కూలు ఆవరణలో బుధవారం సాయంత్రం జరిగిన జిల్లా అపుస్మా ప్రతినిధుల సమావేశంలో నాయుడు మాట్లాడారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న బీఎడ్, డీఎడ్ లేని అన్ ట్రైన్డ్ టీచర్లు తమ తమ స్కూలు డైస్ కోడ్‌లో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వైబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని నాయుడు సూచించారు. దీనికి ఇంటర్ మార్కుల లిస్టు, ఫొటో, ఆధార్ కార్డు నెంబరు, అపాయింట్‌మెంట్ లెటర్ వంటి వాటితో సెప్టెంబర్ 2వ తేదీలోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో చాలా మంది టీచర్లు అర్హత లేకుండానే విద్యార్థులకు బోధిస్తున్నారని, అలాంటి వారు 2019 లోపు ఉపాధ్యాయ శిక్షణ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సర్వీసుకు ఆగస్టు 31 ఆఖరి తేదీగా ముందు ప్రకటించగా అపుస్మా రాష్ట్ర కార్యవర్గం కమిషనరేట్‌లో సంప్రదింపులు జరిపి సెప్టెంబర్ రెండో తేదీ వరకూ పొడిగించేలా చేశారని నాయుడు చెప్పారు. దీనికి సంబంధించిన తరగతులు పూర్తయ్యాక జూన్ 2018, మార్చి 2019లో పరీక్షలు రాసి ఉత్తీర్ణులైనవారికి డీఎడ్, బీఎడ్ లాంటి సమాన సర్టిఫికెట్లను కేంద్రం అందిస్తుందన్నారు. ఈ పరీక్షకు సంబంధించి డీడీ చానల్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. సమావేశంలో అపుస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.గోపీనాథ్, రాజోలు డివిజన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రత్నంరాజు, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నెలవారీ పదోన్నతులు వెంటనే చేపట్టాలి

4న డీఈవో కార్యాలయ ముట్టడికి ఎస్టీయూ పిలుపు



సుబ్బరాజు

రాయవరం (మండపేట) : జిల్లాలో మూడున్నరేళ్లుగా నిలిచిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులను వెంటనే చేపట్టాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.సుబ్బరాజు డిమాండ్ చేశారు. రాయవరంలో ఎస్టీయూ నేతలు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశం సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడున్నరేళ్లుగా నెలవారీ పదోన్నతులకు నోచుకోక జిల్లాలోని ఉపాధ్యాయులు తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనవుతున్నట్టు సుబ్బరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మూడున్నరేళ్లుగా పదోన్నతులు పొందలేకపోవడంతో పలువురు ఉపాధ్యాయులు పదోన్నతులు పొందకుండానే రిటైర్ అవుతున్నారన్నారు. పదోన్నతుల విషయంలో జిల్లా విద్యాశాఖ చొరవ చూపాలని పలుమార్లు వినతిపత్రాలు సమర్పించామన్నారు. అలాగే ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ తక్షణమే రిలీవ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల క్యాడర్ వివరాలు జిల్లా ట్రెజరీ అధికారికి అందని దున జిల్లాలో సుమారు 600 మంది ఉపాధ్యాయులు వచ్చే నెల ఒకటవ తేదీన జీతాలు పొందలేకపోతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంతో పాటు, నూతన పెన్షన్ విధానం రద్దు కోరుతూ వచ్చే నెల 4న కాకినాడ డీఈవో కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ మహాధర్నాను జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెలగల భామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్షపై అవగాహన సదస్సు 8కి వాయిదా

అమలాపురం టౌన్ : అమలాపురం కేంద్రంగా పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గ్రూప్–4 పరీక్షపై అవగాహన సదస్సును ముందు ప్రకటించినట్లుగా సెప్టెంబర్ 3న కాకుండా అదే నెల 8వ తేదీకి మార్చినట్లు ఆ సంస్థల ప్రతినిధుల సమావేశం ప్రకటించింది. స్థానిక వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో ఈ సంస్థల ప్రతినిధుల సమావేశం బుధవారం జరిగింది. పూలే అంబేద్కర్ యూత్, డివిజనల్ ఎస్సీ ఎంప్లాయీస్, బీసీ ఎంప్లాయీస్, పీవీ రావు మెమోరియల్ సొసైటీ, శ్రీ ఎంపవర్‌మెంట్ ఫౌండేషన్, రూరల్ విలేజెస్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కోనసీమ పీఈటీల అసోసియేషన్ల సంయుక్తంగా గ్రూప్–4 పరీక్షపై అవగాహన సదస్సులు, మోడల్ పరీక్షలు, ఉచిత శిక్షణ నిర్వహించేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. పై సంస్థల ప్రతినిధులు సమావేశమై అవగాహన సదస్సు తేదీ మార్పుపై చర్చించారు. సెప్టెంబర్ ఎనిమిదో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు అమలాపురంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో గ్రూప్–4 పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవగాహన సదస్సు, మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్టు వారు వెల్లడించారు. అభ్యర్థులు ఈ తేదీ మార్పును గమనించాలని సూచించారు. మోడల్ పరీక్షలో ప్రతిభ చూపిన 300 మంది అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. సమావేశంలో వివిధ సంస్థల ప్రతినిధులు గెడ్డం ప్రదీప్, యిళ్ల సత్యనారాయణ, ఏజీఎస్ రాజ్‌కుమార్, రమేష్, గోసంగి బంగర్రాజు, దాసరి పటేల్ బాబు, పోతుల సుభాష్‌చంద్రబోస్, నేరేడుమిల్లి సత్యనారాయణ, తాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పనితీరుపై నివేదిక

- ప్రతినెలా వైద్యులకు గ్రేడింగ్‌లు
- ఈ నెల నుంచే పీహెచ్‌సీల్లోవర్తింపు


రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

రాయవరం (మండపేట) : ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు (పీహెచ్‌సీలు) వస్తున్న రోగులకు అందుతున్న వైద్య సేవల ఆధారంగా వైద్యుల మధ్య పోటీ ప్రారంభమైంది. వైద్యాధికారులకు నెలవారీ గ్రేడింగులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రేడింగ్ ఆధారంగా వైద్యుల పనితీరుకు (కీ–ఫెర్ఫార్మెన్స్ ఇండికేటర్)ను మదింపు చేయనున్నారు. ఈ నెల నుంచే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్యుల పనితీరును గుర్తించాలని భావిస్తోంది.

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు	: 128
సీహెచ్‌సీలు	: 22
ఏరియా ఆస్పత్రులు	: 07
ఆరోగ్య ఉప కేంద్రాలు	: 839
పనిచేస్తున్న వైద్యులు	: 248

గ్రేడింగ్ ఇస్తారిలా..

ప్రతి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యాధికారి నెలలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించారు? ఎంత మంది అవుట్ పేషెంట్ల (ఓపీ)ను చూశారు?, హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్ని ఎన్ని గుర్తించారు? వారికి అందించిన వైద్యసేవలు ఏమిటి? సామాజిక వ్యాధుల నిర్మూలనకు తీసుకున్న చర్యలు, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాల అమలు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు, ఎన్టీఆర్ బేబీకిట్, జననీ సురక్షణ యోజన పారితోషికం, నెలలో విధులకు ఎన్ని రోజులు హాజరయ్యారు? ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారా? వంటి పలు అంశాల ఆధారంగా వైద్యాధికారులకు గ్రేడింగ్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో కొన్ని అంశాలకు ఐదు మార్కులు, మరికొన్నింటికి 2.5 మార్కులు చొప్పున కేటాయిస్తారు. వంద మార్కులకు వైద్యాధికారుల పనితీరును ప్రతి నెలా మదింపు చేసి జిల్లా స్థాయిలో గ్రేడింగులను కేటాయిస్తారు. నెలలో ఒక్కో వైద్యాధికారి కనీసం 2,500 మంది అవుట్ పేషెంట్లను చూడాలని లక్ష్యంగా నిర్ణయించా రు. ఇది ప్రతినెలా ఉంటుందని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ప్రతి నెలా 10వ తేదీ నాటికి ఈ వివరాలతో కూడిన ప్రొఫార్మాలను పూర్తిచేసి పీహెచ్‌సీ వైద్యాధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపాలి. పీహెచ్‌సీలో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్ట్ వైద్యాధికారులు ప్రతి ఒక్కరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.

ప్రోత్సాహకాలు ఉన్నాయి..

విధుల్లో మంచి పనితీరును కనబరిచే వైద్యాధికారులకు గ్రేడింగ్ ఆధారంగా ప్రోత్సాహకాలను అందించనున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులను సైతం ఇవ్వనున్నారు. ఈ పోటీలో ప్రతి వైద్యాధికారి పాల్గొని తీరాల్సిందే. ఈ పోటీ మంచి వాతావరణంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. గ్రేడింగ్ విధానం వైద్యుల్లో జవాబుదారీతనం పెంచుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

ఆదేశాలు వచ్చాయి..



వైద్యాధికారులకు గ్రేడింగ్ విధానం అమలు చేస్తూ ఆదేశాలు వచ్చాయి. ప్రతి నెలా పనితీరుపై ఉన్నతాధికారులకు వారు సూచించిన ప్రొఫార్మాల్లో నివేదికలు ఇవ్వాల్సి ఉంది. వాటి ఆధారంగా మార్కులు కేటాయిస్తారు.

– సంధ్యాదేవి, పీహెచ్‌సీ వైద్యాధికారి, మాచవరం, రాయవరం మండలం

పోటీతత్వాన్ని పెంచుతుంది..



గ్రేడింగ్ విధానం వైద్యుల్లో పోటీతత్వాన్ని పెంచుతుంది. రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుతాయనడంలో సందేహం లేదు.

– డాక్టర్ పి.చంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కాకినాడ

గంజాయికి అడ్డాగా అన్నవరం!

- మంగళవారం తెల్లవారుజామున విశాఖ ఏజెన్సీ పోలీసుల తనిఖీలు
- వారి అదుపులో ఓ వ్యక్తి


గతంలో ఆటోలో గంజాయి స్వాధీనం చేసుకున్న దృశ్యం

అన్నవరం(ప్రత్తిపాడు) : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం గంజాయి స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందా? విశాఖ ఏజెన్సీ నుంచి అన్నవరం గంజాయి తరలించి ఇక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు విశాఖ పోలీసులు. ఆ జిల్లాకు చెందిన స్పెషల్ బ్రాంచ్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అన్నవరంలో దాడులు నిర్వహించిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. మఫ్టీలో ఆరుగురు పోలీసులు అన్నవరంలోని సినిమాహాల్ సెంటర్‌లోని ఓ లాడ్జితో పాటు దాని వెనుక గల ఇళ్లన్నంటినీ ఆకస్మికంగా తనిఖీ చేయడం సంచలనం కలిగించింది. సుమారు గంట సేపు ఈ పోలీసులు తనిఖీ చేశారు. అనంతరం ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని నర్సీపట్నం తీసుకువెళ్లినట్టు ఆ ప్రాంతవాసులు తెలిపారు. చాలా కాలంగా విశాఖ మన్యం నుంచి గంజాయి అన్నవరం తరలించడం, అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేయడం జరుగుతోందని తెలిసింది. అన్నవరంలో కేజీ రూ.500కు కొనుగోలు చేసి దానిని కేజీ రూ.2,000 వరకూ చెన్నై తదితర ప్రాంతాలకు చేరవేస్తున్నట్టు సమాచారం.

గతంలో అన్నవరంలో గంజాయి పట్టివేత

గతంలో పలుమార్లు అన్నవరంలో గంజాయిని పట్టుకున్నారు. గతేడాది రవాణా చేస్తుండగా రెండు సార్లు గంజాయిని పట్టుకున్నారు. విశాఖ జిల్లాకు చెందిన ఆటోలో కొండమీదకు గంజాయిని తరలిస్తుండగా టోల్‌గేట్ వద్ద పట్టుకున్నారు.

తనిఖీలపై సమాచారం లేదు : అన్నవరం పోలీసులు

విశాఖ జిల్లా పోలీసులు తనిఖీ చేసిన విషయం తమకు తెలియదని అన్నవరం పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రి హెడ్‌కానిస్టేబుల్ వీరబ్బాయ్ 'సాక్షి'తో మాట్లాడుతూ తమ వద్దకు ఆ పోలీసులు రాలేదని తెలిపారు.

ఆయన నిర్ణయమే శిరోధార్యం

- ఉద్యమాన్ని నడిపించే భారాన్ని ముద్రగడకే వదిలిన నేతలు
- కిర్లంపూడిలో 13 జిల్లాలో కాపు జేఏసీ నాయకుల భేటీ
- ఉద్యమంపై అభిప్రాయాలు వెల్లడి
- మూడు నెలలు విరామం ఇద్దాం : కాపు ఉద్యమనేత పద్మనాభం

జగ్గంపేట :

రిజర్వేషన్ల పోరుబాటలో అలసిన కాపులకు కాస్త విరామం లభించింది. కాపు ఉద్యమానికి మూడు నెలలు బ్రేక్ ఇస్తున్నట్టు ప్రకటించారు. బుధవారం కిర్లంపూడిలో ముద్రగడ నివాసంలో 13 జిల్లాలో జేఏసీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉద్యమాన్ని ముందుకు నడిపించే బాధ్యతను పెద్దాయన(కాపు ఉద్యమ నేత, మాజీ ఎంపీ ముద్రగడ పద్మనాభం)పై పెట్టారు. కాపు జేఏసీ నాయకుడు ఆరేటి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముద్రగడ ముఖ్యఅతిథిగా పాల్గొనగా నేతలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. పాదయాత్రకు విరామం ఇద్దామని, మండల, జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీలు వేద్దామని, బైక్ ర్యాలీలు, బస్ యాత్రలతో నిరసనలు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపడదామని సూచించారు. కాపు రిజర్వేషన్లను కల్పిస్తామని నమ్మించి మోసగించిన చంద్రబాబుకు 2019లో సరైన విధంగా కాపులు సమాధానం తెలపాలని పలు సూచించారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు గతంలో కాపుల్లోని కొందరు ధనవంతులు రిజర్వేషన్లను వద్దనడంతో ఆ ఫలితం ఇప్పటికీ అనుభవిస్తున్నామన్నారు. నల్లా విష్ణు మాట్లాడుతూ ముద్రగడ వెనక ఉంటామని ఆయన ఉద్యమం నడిపించాలన్నారు. కోనసీమ నుంచి ఉద్యమానికి అవకాశం ఇవ్వాలని నల్లా పవన్ కోరారు. కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ ఉద్యమానికి రెండు మూడు నెలలు విరామం ఇచ్చి ఈలోపు గ్రామ స్థాయి నుంచి జాతిని చైతన్యం చేద్దామన్నారు. పాలకొల్లుకు చెందిన ముత్యాల శ్రీరామ్ మాట్లాడుతూ రిజర్వేషన్లను సాధించుకునే వరకు నిరసనలు కొనసాగించాలన్నారు. జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్న కాపులంతా ఉద్యమంలో ఐక్యంగా పనిచేయాలన్నారు. వైజాగ్‌కు చెందిన తోట రాజీవ్ మాట్లాడుతూ కాపులతో పాటు బడుగు, బలహీన వర్గాల కోసం ముద్రగడ పోరాటం సాగించేం దుకు సిద్ధమన్నారు. రాయలసీమ ప్రాం తం నుంచి వచ్చిన వారు తమ ప్రాంతా నికి రావాలని ముద్రగడను కోరారు. మిండగుదిటి మోహన్ మాట్లాడుతూ ఉద్యమంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. చివరగా జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ మీ అభిప్రాయాలకు అనుగుణంగా ముద్రగడ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తారన్నారు.


జేఏసీ సమావేశానికి హాజరైన కాపు నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ. చిత్రంలో ముద్రగడ తదితరులు

మూడు నెలలు విరామం

ముద్రగడ చివరగా తన ఉద్యమానికి మూడు నెలలు విరామం ప్రకటించి ఈలోపు సమస్యను చంద్రబాబు పరిష్కరించేందుకు గడువు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఇదిలా ఉండగా ఉద్యమానికి మూడు నెలల విరామం గురించి తెలుసుకున్న పోలీసుల మోముల్లో ఆనందం కనిపించింది. కార్యక్రమంలో నాయకులు కడపకు చెందిన సమత రాము, పశ్చిమగోదావరికి చెందిన చినమిల్లి వెంకటరాయుడు, తుమ్మలపల్లి రమేష్, గౌతు స్వామి, గణేషుల రాంబాబు, నరాలశెట్టి నరసింహారావు, రొక్కల సూర్యప్రకాశం, శంకరరావు, జంగాడ అమరనాథ్, నారాయణరెడ్డి, రామ్మూర్తి, నెట్టెం సుబ్బారావు, అరిగెల సాయికుమార్, జీవీ రమణ, మలకల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

'మాదిరెడ్డి' ట్రస్ట్ సేవలు అభినందనీయం

రూ.1.06 లక్షల విద్యార్థులకు సాయం


'మాదిరెడ్డి' ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్న డాక్టర్ సత్యనారాయణ

రాజోలు : మాదిరెడ్డి వెంకట సూర్యాకాంతం మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని డాక్టర్ కేవీవీ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు మైలవరపు రవీంద్రనాథ్, బీవీ భద్రం పేర్కొన్నారు. బుధవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో 28మంది విద్యార్థులకు రూ.1.06 లక్షల ఉపకార వేతనాలుగా సాయం అందించారు. ట్రస్ట్ చైర్మన్, ఉపాధ్యాయుడు మేడిచర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా మాదిరెడ్డి ట్రస్ట్ ద్వారా ప్రతిభ చూపుతున్న నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం అందిస్తున్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్, పీజీ చేస్తున్న విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నామని శ్రీనివాసరావు వివరించారు. గతంలో ట్రస్ట్ ద్వారా సాయం పొంది ప్రస్తుతం ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న పి.వేణుగోపాలస్వామి, చక్ర రామారావు, ఎం.సూర్యకుమారి, పి.నీలిమ, నరేష్‌లు రూ.25 వేలు ట్రస్ట్‌కు అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాయం పొందిన విద్యార్థులు స్థిరపడి ట్రస్ట్ ద్వారా సాయం అందించేందుకు ముందుకు రావడం గర్వంగా ఉందన్నారు. దీని వల్ల భవిష్యత్‌లో ట్రస్ట్ కార్యకలాపాలు నిర్విఘ్నంగా జరుగుతాయన్నారు. ఉపాధ్యాయులు పిండి ప్రసాద్, ఎస్.ఎస్.ఎస్.శర్మ, ట్రస్ట్ సభ్యుడు మాదిరెడ్డి ఎస్.జె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో కూచిపూడిపై ఆనెం సంతకం

నర్తనం

- నగరంలో ఆ నాట్యానికి ఆద్యుడు ఆయనే..
- ఇంటికో నాట్యకారుడు ఉండాలనేది ఆయన లక్ష్యం



నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతో ఆనెం లక్ష్మణరావు



స్త్రీ పాత్రలో నర్తిస్తున్న లక్ష్మణరావు




నాట్యాచార్యులు లక్ష్మణరావు


కాకినాడ కల్చరల్ : నగరంలో కూచిపూడి నృత్యానికి ప్రాణ ప్రతిష్ఠ చేసి విస్తృత ప్రచారం చేసిన ఘనత ఆనెం లక్ష్మణరావుకు దక్కుతుంది. ప్రతి ఇంటిలో కూచిపూడి నృత్యకళాకారుడు ఉదయించాలనే దృఢ సంకల్పంతో ఆయన జీవించారు. కాకినాడలో నిర్వహించే ప్రతి ఉత్సవంలో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసి కూచిపూడి నృత్యానికి విశిష్టత తీసుకువచ్చారు. 1945లో శ్రీకాకుళం జిల్లా పుల్లెటి మామిడిపల్లి గ్రామంలో ఆనెం సన్యాసిరావు, నీలమ్మ దంపతులకు లక్ష్మణరావు జన్మించారు. తరువాత వీరి తల్లిదండ్రులతో కలిసి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో స్థిరపడ్డారు. ఆనెంకు చిన్నతనం నుంచి నాట్యమంటే ప్రీతి. అలనాటి కీలుగుర్రం, బాలరాజు చిత్రాల్లోని పాటలకు అనుగుణంగా నర్తించేవారు. అది చూసి తల్లిదండ్రులు దండించడంతో ఇంటి నుంచి పారిపోయి నాట్యాచార్య గంటా కనకరావు వద్ద శిష్యరికంలో చేరారు. ఫీజుకు, బతుకుదెరువుకు హోటల్‌లో సర్వర్‌గా, రైల్వే స్టేషన్‌లో పండ్లు విక్రయిస్తూ నాట్యం నేర్చుకున్నారాయన. 1972లో కాకినాడలో స్థిర పడ్డారు. నాట్యాచార్య కోరాడ నరసింహారావు పరిచయంతో వీరి దశ మారింది. దేశ, విదేశాల్లో కోరాడ బృందంతో అనేక ప్రదర్శనలు చేశారు. అప్పటి ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాష్ట్రపతులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, జాకిర్ హుస్సేన్, వీవీ గిరిల సమక్షంలో ప్రదర్శనలు చేసి ప్రశంసలు పొందారు. 1972లో కాకినాడలో నటరాజ కళామందిర్ ప్రారంభించి ఎంతో మందికి కూచిపూడి శిక్షణ ఇచ్చి దేశ, విదేశాల్లో ప్రదర్శనలు ఇప్పించి కాకినాడ కీర్తిని ఖండాంతరం చేశారు. సాటి కళాకారులను సత్కరించే సంప్రదాయానికి ఆనెం శ్రీకారం చుట్టారు. భరత కళాప్రపూర్ణ పద్మశ్రీ డాక్టర్ నటరాజరామకృష్ణ, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, పద్మశ్రీ కోరాడ నరసింహారావులను 1977లో బంగారు సింహతలాటంతో సత్కరించారు. 1985లో తణుకులో ఆయన 36 గంటల నృత్యప్రదర్శన చేశారు. అలాగే స్థానిక సూర్యకళామందిర్‌లో ఏప్రిల్ 13, 1985లో 75 గంటల పాటు నృత్య ప్రదర్శన చేసి ప్రపంచ రికార్డు సృష్టించారు. స్త్రీ వేషధారణలో ప్రేక్షకుల మదిని దోచేవారు. వీరి కృషికి పలు సంస్థలు భరతకళాబిజ్ఞ, తాండవలాస్య నృత్య చక్రవర్తి, నృత్య సామ్రాట్ వంటి బిరుదలతో సత్కరించాయి. మన సంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని ఖండాంతర వ్యాప్తి చేయాలనేది ఆయన ఆశయం. ఆయన 2008 ఆగస్టు 25న స్వర్గస్తులయ్యారు. ఇంతటి కీర్తి కలిగిన గురుదేవులు ఆనెం లక్ష్మణరావు శిష్యులు, ప్రశిష్యులు ఆయన సిరిమువ్వల సవ్వడిని ఇప్పటికి వినిపించేందుకు ఏటా నృత్యనీరాజనం చేస్తున్నారు. ఈయన ఆశయాలను వంశపారంపర్యంగా ఈయన కుమారుడు ఆనెం ప్రసాద్ తీసుకొని కొనసాగిస్తు ఎంతో మందికి నాట్యరంగలో శిక్షణ ఇస్తున్నాడు. ఏటా ఆనెం లక్ష్మణరావు జీవిత కాల పురస్కారాలను కళారంగంలో ప్రముఖులకు ప్రదానం చేస్తున్నారు.



గిరి శిఖరం వారి జీవనం ద...

ఆదిమ గిరిజన తెగల్లో అట్టడుగు వర్గానికి (ప్రిమిటివ్) చెందిన కొండరెడ్ల జనాభా నాలుగు విలీన మండలాల్లో 9,127 పైచిలుకు ఉంది. 2672 కొండరెడ్ల కుటుంబాలు 65 ఆవాసాల్లో దుర్భర జీవనం గడుపుతున్నారు. కారుమానుకొండ, నల్లమామిడిగొంది, పులుసుమామిడిగొంది, చింతగండి, గబ్బిలాలగొంది, టేకులొద్ది, కోపిరిమెట్ట, కళింగమిద్ది, బాయిబొక్క, చల్లకవ్వం, వేగేసిగండి, కూటూరుగట్టు, ముల్లూరుగట్టు, విద్యానగం తదితర గ్రామాల్లో కొండరెడ్లు నివసిస్తున్నారు. ఆచార వ్యవహారాలు గిరిజనుల కంటే ఎంతో భిన్నంగా ఉంటాయి. కొండలు దిగితే తల్లివంటి ప్రకృతి ఒడిని విడిచినట్టేనని, జనస్రవంతిలోకి వస్తే మైల పడతామని, జబ్బుపడితే తప్పు చేశామని, పంటలు పండకుంటే దేవుడికి కోపం వచ్చిందని కొండరెడ్లు లోలోపలే మథన పడుతుంటారు. మూఢనమ్మకాలకు కొండరెడ్ల కుగ్రామాలు పెట్టింది పేరు. వీరి సాంప్రదాయాల్లో కీడుపాక ఎంతో కీలకమైంది. కొండలపై వున్న కొండరెడ్ల తెగకు చెందిన కోపిరిమెట్ట గ్రామం గురించిన విశేషాలు ఇవి.





చెలమ నీరు తోడుకుంటున్న కొండరెడ్డి మహిళ



గబ్బిలాలగొంది గ్రామవాసులు



గ్రామం శివారులో కీడుపాక..

కొండరెడ్ల సాంప్రదాయాల్లో కీడుపాక ఎంతో కీలకమైంది. గర్భిణి ప్రసవించిన అనంతరమే కీడుపాకలో (మైల పడిందని) ఉంచుతారు. ఆచార వ్యవహారాల్లో భాగంగా నెలల పాటు కీడుపాకలో ఉంటే సకలదోషాలు హరిస్తాయని కొండరెడ్లు బలంగా నమ్ముతారు. రజస్వల సమయంలో అలాంటిదే మరో పాక నిర్మించి అందులో మూడు వారాలు ఉంచుతారు. ఆ సమయంలో కీడుపాక పరిసర ప్రాంతానికి పురుషులు వెళ్లకూడదు. అలావెళ్లితే పెద్ద నేరంగా

ప్రభుత్వ పథకాలు ఉత్తిమాటే..

ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొండరెడ్ల దరిచేరడం లేదు. అర్హత కలిగిన కొండరెడ్లకు నేటికీ పింఛన్ అందడంలేదు. వ్యవసాయ పనిముట్లు గాని, విత్తనాలుగాని వారి దరిచేరవు. ట్రైకార్ రుణాలు అంటే ఏమిటో కొండరెడ్లకు తెలియదు. జాబ్‌కార్డులు లేని కొండరెడ్లు అనేక మంది ఉన్నారంటే అతిశయోక్తికాదు. ఐదారేళ్లకు ఒకసారి కొండరెడ్లకు ఐటీడీఏ మేకలు, గొర్రెల యూనిట్లను పంపిణీ చేసినా వాటిపై వెటరినరీ సిబ్బంది అజమాయిషీ లేకపోవడంతో రకరకాల వ్యాధులుసోకి కొద్ది కాలానికే అవి మృత్యువాత పడుతున్నాయి. విభజన అనంతరం కొండరెడ్ల సంక్షేమం గురించి పట్టించుకున్న నాథుడే లేడంటే ఆశ్చర్యం వేయకమానదు.

ఆధునిక సేద్యమే మునీంద్రుడి ధ్యానం

ముమ్మిడివరం : అధునాతన వ్యవసాయం ఆయన విధానం. స్వతహాగా వ్యవసాయ కుటుంబానికి చెందిన పెద్దిరెడ్డి మునీంద్రరావు ముమ్మిడివరం గాడిలంకకు చెందినవారు. వ్యవసాయం వ్యయసాయమవుతున్న తరుణంలో సొంత భూమి 10 ఎకరాలున్నా మరో 20 ఎకరాల వరకూ కౌలుకు సాగు చేస్తున్న మోతుబరి ఆయన. వెదజల్లు, శ్రీవరి పద్ధతులలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. రైస్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (వరినాట్లు వేసే యంత్రం) వినియోగించి వెదజల్లు పద్ధతిలో ప్రస్తుత ఖరీఫ్ సాగును చేపట్టారు.

పశువులంటే ప్రేమ

ఆయనకు పశుసంపద వృద్ధిపై మక్కువ. పరిసర గ్రామాల్లో ఎక్కడ పొలం ఉన్నా అక్కడ పశువుల కొట్టం ఉంటుంది. దేశవాళీ పశువుల పెంపకం ఆయనకు ఇష్టం. పాలదిగుబడితో నిమిత్తం లేకుండా అన్ని రకాల పశువులను పెంచుతారు. సుమారు 50 పశువుల వరకు ఈయన కొట్టంలో దర్శన మిస్తుంటాయి. వాటి నిర్వహణకు రూ.25వేల ఖర్చుతో నాణ్యమైన దాణా, పచ్చిగడ్డి అందిస్తూ ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా పెంచుతున్నారు.



పశువులతో మమేకమవుతూ... (అంతరచిత్రం) ట్రేలో వరినారును పరిశీలిస్తున్న మునీంద్రరావు



ఆక్వా సాగులోనూ దిట్ట

విదేశీ కరెన్సీని ఆర్జించి పెట్టే ఆక్వా సాగుపైనా మునీంద్రరావు తన దైన ముద్ర వేసుకున్నారు. పదేళ్లుగా ఆక్వాసాగులో అనేక సత్ఫలితాలు సాధించారు.

రాజకీయ నేపథ్యం

మునీంద్రరావు ఎంపీటీసీ సభ్యుడిగా, ఆయన భార్య వరలక్ష్మి సర్పంచ్‌గా పనిచేశారు. పగలంతా వ్యవసాయ పనులు, రాజకీయాలతో తలమునకలయ్యే ఈయన రాత్రివేళ ఆక్వా సాగుకు కేటాయిస్తారు.





తరాలు మారినా కొండరెడ్ల తల రాతలు మారడం లేదు. హైటెక్ యుగంలో కూడా బాహ్య ప్రపంచానికి దూరంగా జీవిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొండలు, గుట్టలను దాటి వారి దరికి చేరడం లేదంటే అతిశయోక్తి కాదు. అడవి దుంపలు, పోడు వ్యవసాయం జీవనాధారంగా బతికే కొండరెడ్లు అనేక సమస్యలతో కొండలపైన కునారిల్లుతున్నారు. తాగునీరు, విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు వారికి నేటికీ గగన కుసుమమే.

– కూనవరం

ఆవాసం ...ర్భరం

- కందమూలాలే జీవనాధారం
- మౌలిక వసతులు మృగ్యం
- గిరి తెగల్లో దిగువ స్థానం
- మూఢ నమ్మకాలతో కునారిల్లుతున్న గ్రామాలు
- తరాలు మారినా మారని కొండరెడ్ల తలరాతలు



గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఉన్న కొండరెడ్డి మహిళలు. (అంతరచిత్రం) కీడుపాక ముందు ఉన్న బాలింత

బతుకు చిత్రం



పరిగణిస్తారు. నెలసరి సమయంలో ఆ మహిళను మూడు రోజుల పాటు కీడుపాకకే పరిమితం చేస్తారు. ఊరు శివారున ఇంటిని పోలిన చిన్నపాక నిర్మించి చుట్టూ తడికతో మూసివేస్తారు. దానినే కీడు పాక అంటారు. అందులో ఉన్నన్ని రోజులు ఆమెకు ప్లేటు, గ్లాస్, బక్కెట్ ప్రత్యేకంగా ఉంచుతారు. ఉదయం, సాయత్రం ఎవరో ఒకరు వెళ్లి ఆమెకు భోజనం తీసుకువెళ్లి అక్కడున్న ప్లేట్‌లో పెట్టి వస్తారు. అటువైపుగా ఎవరూ వెళ్లడానికి వీల్లేదు. ఇటీవల ఈ విధానంలో కొంత మార్పువచ్చింది.

అడవి దుంపలు, ఆకులు,అలములే పంచ భక్ష్య భోజనం

కొండరెడ్లు ఆకులు అలములు, అడవి దుంపలు, కందమూలాలే ఆహారంగా భుజిస్తారు. పోడు నరికి కొండ జొన్న పండిస్తారు. ఏ యేటికాయేడు వేర్వేరు చోట్ల పోడునరికి జొన్న సాగు చేస్తుంటారు. అంతేగాని ఎప్పుడూ ఒకచోట పోడు నరికి సాగుచేయడం వారికి ఇష్టముండదు. తేనెతో పాటు అటవీ ఉత్పత్తులు సేకరించి సంతల్లో విక్రయిస్తారు. వెదురుతో చేటలు, బుట్టలు అల్లుతారు. గతంలో వీరు తయారు చేసిన తట్టలను ఐటీడీఏ సింగరేణి కాలరీస్‌కు విక్రయించి కొండరెడ్లకు ఆదాయ వనరులు సమకూర్చేది. రెండు దశాబ్దాలుగా సింగరేణి మార్కెటింగ్‌కు ఐటీడీఏ మంగళం పాడటంతో కొండరెడ్లు తయారుచేసిన వెదురు ఉత్పత్తులు వారే సంతల్లో అమ్ము



కుంటూ నానా అవస్థలు పడుతున్నారు.

చేపల వేటంటే ప్రీతి..

కొండరెడ్లు చేపల వేటకు మైళ్ల కొద్ది నడిచి వెళ్లతారు. గిరిజనులు చెరువుల్లో వలలు, చిక్కం ద్వారా చేపల వేట సాగిస్తుంటే, కొండరెడ్లు మాత్రం నదుల వెంబడి పొడవాటి చువ్వలకు గాలాలు అమర్చి ద్వారా చేపల వేట సాగిస్తుంటారు. వేట ద్వారా లభించిన చేపలను గిరిజనులు ఊరంతా పంచుకోగా కొండరెడ్లు మాత్రం ఎవరికి దొరికిన చేపలను వారే ఇంటికి తెచ్చుకుంటారు. చేపల వేటకు వెళ్లిన కొండరెడ్లు నదుల్లో గల్లంతైన సందర్భాలు అనేకం.

పండుగలు, పెళ్లిళ్లలో సందడే సందడి...

కొండరెడ్లు గిరిజనుల మాదిరిగానే పచ్చ పండుగ నిర్వహిస్తారు. జొన్నచల్లే సమయంలో పచ్చపండుగ నిర్వహించి కులదైవానికి మొక్కులు సమర్పిస్తారు. అనంతరం చిక్కుడుకాయల పండుగ, మామిడికాయల పండుగ చేస్తారు. ఆయా కాలాల్లో పండుగ చేసే వరకు చిక్కుళ్లు గాని, మామిడి కాయలను గానీ ఎవరు కోసినా సహించరు. అలాగే పెద్దలు కుర్చిన సంబంధాలనే ఇష్టపడతారు. పెళ్లి తంతు ఒక రోజుతోనే ముగుస్తుంది. పెళ్లి సందడిలో కొమ్ముడోళ్లు, కాలిగవ్వల సవ్వళ్లతో నృత్యం చేస్తారు.



శిశుమరణాలు అధికం..

...జనాభా పెరుగుదల అంతగాలేదు. వాళ్లలో శిశుమరణాలు అధికం. ...లోపం, రక్తహీనత, మలేరియా వంటి వ్యాధులు వారి వెన్నంటే ...గులు, తోగులలో నిల్వ ఉన్న నీరే వారికి తాగునీరు. క్లోరినేషన్ లేక ఆయా కలుషిత నీరు తాగి అనారోగ్యానికి గురవుతుంటారు. ...ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కొద్దిపాటి జబ్బుచేసినా తాయత్తు...తో ముడిపెట్టి ప్రాణం మీదకు తెచ్చుకుంటారు.

సామాజిక ప్రయోజనమే నాటకం లక్ష్యం

- బుల్లితెర ప్రభంజనంలో ఎదురీత
- ఉనికి కాపాడుకునే దిశగా రంగస్థలం
- విశేష కృషి చేస్తున్న శ్రీనివాస కళామండలి

నటనం

మంచికి చెడుకి మధ్య జరిగే సంఘర్షణను తెలియజేస్తూ చివరికి మంచికే విజయం లభిస్తుందని సందేశం ఇస్తూ నైతిక విలువలు పెంపొందించి, సన్మార్గంలో పయనింపజేసే ఉత్తమ ప్రయోజనం కోసం పుట్టిన ప్రక్రియే నాటకం

యానాం : నాటకం ప్రజలను రంజింపజేసే సాధనం. ఎంతోమంది రచయితలు, నటులు, దర్శకులు తెలుగు నాటకరంగ అభివృద్ధికి విశేష కృషి చేశారు. నేడు ఆ పరిస్థితి లేదు. కేబుల్ టీవీ రాకతో రంగస్థల నాటకాలకు ఆదరణ తగ్గింది. సాంఘిక, పౌరాణిక, జానపద నాటకాలు ఎన్నో ప్రజలను శతాబ్దాలపాటు ఉర్రూతలూగించాయి. ఆ ప్రస్థానాన్ని కొనసాగించడమే లక్ష్యంగా ఎన్నో నాటక సంస్థలు పుట్టుకొచ్చాయి. సుమారు 50 ఏళ్లకు పైగా నాటకరంగ చరిత్ర వున్న యానాంలోని కనకాలపేట గ్రామం నుంచి వందలాది మంది రంగస్థల నటులు తయారయ్యారంటే అతిశయోక్తి కాదు. 1978 సంవత్సరంలో కార్తీక దీపారాధన మహోత్సవం సందర్భంగా ఇక్కడి యువకులు ప్రదర్శించిన మొట్టమొదటి నాటకం పూలరంగడు. అది మొదలు స్థానిక కళాకారులు కోన అప్పారావు, యాళ్ల లక్ష్మణరావు, కనకాల సూర్యనారాయణ, బెండా రంగారావు, కాటంశెట్టి త్రిమూర్తులు జక్కపు సత్తిబాబు హంసాని రామలక్ష్మణుడు, తోట భైరవస్వామి, జక్కపు భైరవస్వామి, కొమ్మిరెడ్డి భద్రరావు వంటి అగ్రకళాకారులు ఎందరో ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. ఆ విధంగా మొట్టమొదటిగా శ్రీనివాసా కళామండలిని ఇక్కడ స్థాపించారు. పూల రంగడులో ప్రతినాయక పాత్రలో కోనఅప్పారావు, కథానాయకుడిగా యాళ్ల లక్ష్మణమూర్తి నటనలో జీవించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తదనంతరం షిరిడిసాయి కళామండలి స్థాపించి పౌరాణిక నాటకాలు ప్రదర్శించేవారు. శ్రీరాముడుపాత్రలో కోన అప్పారావు, ఆంజనేయుడు పాత్రలో నామాడి అప్పారావు, లక్ష్మణుడు పాత్రలో జక్కల సత్తిబాబు, శత్రుఘ్నుడి పాత్రలో కోన సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆకట్టుకున్నారు. రామాంజనేయ యుద్ధాన్ని జిల్లాలో సుమారు 50 ప్రదర్శనలిచ్చామని కోన అప్పారావు వివరించారు. షిరిడిసాయిబాబా మహాత్మ్యం కనకాలపేటగ్రామ కళాకారులుచే 55 ప్రదర్శనలిచ్చామని 100 ప్రదర్శనలు చేయాలన్నది లక్ష్యమని ఆయన తెలిపారు. వీటికి బి ఉమాశంకర్ రచయితగా వుండేవారని తెలిపారు. అలాగే నాగభూషణం ప్రదర్శించిన రక్తకన్నీరు నాటకాన్ని వస్తువుగా తీసుకుని నుదుటిరాత అనే నాటకం బహుళప్రాచుర్యం పొందిందని చెప్పారు.

మా తెలుగుతల్లికి మల్లెపూదండ : తెలుగు సాహిత్యాభివృద్ధికి పాటుపడిన వారి గూర్చి తెలుగు వారికందరికీ తెలియజేయాలనే లక్ష్యంతో మా తెలుగు తల్లికి మల్లెపూదండ అనే నాటకాన్ని 72 మంది కళాకారులచే రంగస్థలంపై వేయడం జీవితంలో మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందని తెలిపారు. జానపదాలు తెరమరుగవకుండా గారడి ఆర్ట్స్ అకాడమీని స్థాపించి దాని ద్వారా కోలాటం, గారడి, గరగన్న నృత్యం, ఆలాగే పుదుచ్చేరి, మాహే, కారైకల్‌కు చెందిన 150 మంది కళాకారులను ఒకే వేదికపై అప్పటి రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ ఎదుట ఢిల్లీ గణతంత్ర ఉత్సవాలలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఇంకా తానా,ఆటా వంటి అమెరికా సంస్థల్లో నాటకాలు వేయడానికి అనేక వ్యయప్రయాసలు పడ్డామని ఆర్థికంగా చేయూత నిచ్చేవారు ప్రస్తుతం కరువయ్యారని అన్నారు. ప్రముఖనటుడు కనకాల దేవదాసు లాంటి కళాకారులు ఈ గ్రామానికి చెందినవారు కావడం గమనార్హం.



భువనవిజయంలో సన్నివేశం



రామాంజనేయ యుద్ధం నాటకంలో సన్నివేశం

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 96031 45395 [B-377]

Services

BUSINESS OFFER



■రూ.75000/– లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6189]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0064]

HEALTH CARE



WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-14276]

Education

■D.Ed SEATS కలవు LAST CHANCE D.Ed పాతబ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు.అతి తక్కువ (కౌన్సిలింగ్ ఫీజ్) వివరాలకు M.V.R D.Ed కాలేజ్-అత్తిలి Contact : 94410 92044, 99086 60445. [P-856061]

■డైరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్–2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597391]

Wanted

■ రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిన సంస్థ నందు రికార్డు వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను .జీతం:9000/- సంప్రదించండి: 78934 96089. [P- 856330]

■Wanted Teachers, to teach L.K.G-V(E.M) all Subjects contact S.K.V.S.M. Model School, Cheediga, K.K.D. Ph : 9573101861 [R-840458]

■ 10th, ఇంటర్ (P/F) కలిగిన APEX కం.లో జాబ్ చేయుటకు 28 సం॥లలోపు యువకులు కావలెను. వేతనం కేటగిరిని బట్టి నిర్ణయిం చెదరు. రూమ్ ఫ్రీ. ఫీజ్‌లేదు. ✆ 91824 27345 [B-1295]

■బెడ్‌సైడ్ అటెండర్స్ (ఆయాలు) జీతం : 7,000, వంట వారు-భార్యభర్తలు లేదా ఇద్దరు ఆడవాళ్ళు జీతం 13,000, నర్సు జీతం : 8,000, హోల్డ్ ఏజ్ హోమ్, ఎం.వి.పి కాలనీ వైజాగ్. ఫోన్ : 92463 73968, 70135 17158 [V- 680262]

■ Hyd. లోని MMC హెల్త్‌కేర్ నందు పనిచేయుటకు ఆయాలు, నర్సులు, వార్డ్ బాయ్స్ కావలెను. జీ: 8–12వేలు. రూం+ భోజనం ఫ్రీ. సంప్ర: RTC కాలనీ, తిరుమలగిరి, Hyd. 9000638842. [HA-9242]

■ HYDలో ఇంట్లో ఉంటూ ఇంటి పనికి/వంట పనికి & వృద్ధులను/పిల్లలను చూసుకోవడానికి స్త్రీ /పురుషులు కావలెను వ॥ 20–40 సం॥ రూం +అకామిడేషన్. 9063230058/9063230059 [H-691567]

■ నిరుద్యోగులు గృహిణులు,విద్యార్థులు మీ తీరిక సమయంలో ఇంట్లో ఉంటూ SMS కంపెనీకి పార్ట్‌టైమ్, జాబ్‌చేస్తూ వారం వారం అధిక ఆధాయం పొందండి.సంప్ర: 9703513926,91609426347 [C-860784]

■ ఏలూరు కేంద్రముగా వెలువడుతున్న "చతుర్ముఖి" తెలుగు దిన పత్రికకు డివిజన్/నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లు కావలెను. అనుభవం , ఆశక్తి ఉన్నవారు సంప్రదించండి : 94914 74499. [P-86]

■Wanted Marketing Executive to work in reputed Industrial Spares shop. No experience needed. should be willing to travel East & West Godavari Dists. Contact with photo. Sree Rama mill stores, opp : Hotel Challa Residency, T. Nagar, RJY [R-860108]

■హెల్పర్లు మరియు వాటర్ వాష్ అభ్యర్థులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. జీతం : రూ. 9000/– Cont: ఉమామహేశ్వర రావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూవీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-92]

■Wanted Fresh Graduates. Male Below 25, Fluent in English For Post Of Medical Representatives. Attractive Salary + Allowances. Venue On : 02.09.2017 @ 10am to 1pm At Hotel Vishnu Residency, Opp : Ratna Palace Main Road, Rajamundry. For Further Details Contact : 92466 71435. [NA-7268]

■సౌది ఎయిర్ పోర్ట్ లేబర్, లైట్ & హెవీ డ్రైవర్స్ దుబాయ్ కంపెనీ లేబర్, డీజిల్ మెకానిక్. 93941 33165, 94945 60315. Lic No. B0473/MUM/PAR/1000+/5/8502/2009. [R-840486]

■జీతం : రూ.10,000/–+ రూ.6,000/– (ఇన్సెంటివ్) = రూ.16,000/–.2 వీలర్ సర్వీస్‌లో టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న కస్టమర్ కేర్ అడ్వైజర్స్ (జెంట్స్) కావలెను. ఇంటర్వ్యూ: ఉ.10 నుండి 12 వరకు, Cont : ఉమామహేశ్వరరావు, శ్రీ దేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్ అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-72]

■కాకినాడ త్రివేణి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో పనిచేయుటకు GNM, ANM చేసిన నర్సులు, డెంటల్ చైర్ సైడ్ అసిస్టెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఇంటర్వ్యూ : ఆగస్టు 30,31 తేదీల లో ఉ॥ 10గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు., అడ్రస్ : 2–16–1, కనకదుర్గ గుడి ఎదురుగా, శిరంగు వారి వీధి, వెంకట్‌నగర్, ఆదిత్యస్కూల్ వద్ద, కాకినాడ. సెల్: 91770 87777. [R-43]

వాసిరెడ్డికి ముద్రగడ పరామర్శ

కాకినాడ : తొక్కిసలాటలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకున్న కాపు సద్భావన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసును మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం బుధవారం రాత్రి పరామర్శించారు. గాంధీనగర్‌లోని వాసిరెడ్డి చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని, సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వైద్యులతో కూడా ముద్రగడ మాట్లాడారు. ఏసుదాసు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాపు జేఏసీ నేతలు ఆకుల రామకృష్ణ, గౌతు స్వామి, నరిసే శివాజీ, గణేషుల రాంబాబు, రాపేటి పెద్ద, ఆరేటి ప్రకాష్, చల్లా సత్యనారాయణ, జిల్లా కాపు సద్భావన సంఘ కార్యదర్శి బసవా ప్రభాకరరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మిండగుదిటి మోహన్ తదితరులు ఉన్నారు.



ఏసుదాసును పరామర్శిస్తున్న ముద్రగడ. చిత్రంలో కాపు జేఏసీ నేతలు ఆకుల రామకృష్ణ తదితరులు

జిల్లా టీటీ జట్ల ఎంపిక పోటీలు

తాడితోట (రాజమహేంద్రవరం సిటీ) : సెప్టెంబర్ 21 నుంచి 24 వ తేదీ వరకూ అనంతపురంలో జరిగే అంతర్ జిల్లా, రాష్ట్ర చాంపియన్ షిప్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక పోటీలు రాజమహేంద్రవరం టౌన్ హాల్ రోడ్డులోని టీటీ అకాడమీలో సెప్టెంబర్ 3న జరుగుతాయని రాష్ట్ర టీటీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను వచ్చే నెల రెండో తేదీ సాయంత్రం ఆరు గంటలలోపు తమ పేర్లు 986 637 7035. నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పురుషులు, మహిళలు, జూనియర్ బాలురు, (18) అనే విభాగాల్లో పోటీలు నిర్వహించి జట్లను ఎంపిక చేస్తారని తెలిపారు. వారు తూర్పు గోదావరి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, జిల్లా క్రీడాకారులు అందరూ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

భారత్ విద్యాశ్రీ అవార్డుకు మంగారాణి ఎంపిక



కంబాలచెరువు (రాజమహేంద్రవరంసిటీ) : ప్రతిష్టాత్మక భారత్ విద్యాశ్రీ అవార్డుకు రాజమహేంద్రవరం నాగరాజా నగరపాలకసంస్థ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఎం.మంగారాణి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ వివరాలను భారత్ టాలెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.అన్నపూర్ణ బుధవారం తెలిపారు. ఏటా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారి సేవలకు అవార్డులను ప్రదానం చేస్తున్నట్టు తెలిపారు. మంగారాణి లెసన్స్ పేరుతో యూట్యూబ్‌లో చానెల్‌ను నిర్వహిస్తూ విద్యార్థులకు, పలు పాఠశాలకు ఎంతో విలువైన విద్యావిధానాలను అందిస్తున్నారని, ఆమెకు ఈ అవార్డును అందజేస్తున్నారు. సెప్టెంబర్ మూడో తేదీన ర్యాలిలో గల అబ్రకదబ్ర కళావేదికలో జరిగే కార్యక్రమంలో దీన్ని బహూకరిస్తారన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు సభ్యులు

జగ్గంపేట : విజయవాడలో సెప్టెంబరు ఒకటి నుంచి మూడో తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు జిల్లా జట్టును బుధవారం జగ్గంపేటలో ఎంపిక చేశారు. జూడో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ప్రాంగణంలో 20 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరిలో బాలికలు ఎన్.సుష్మసాయిలక్ష్మి, అమృత వర్షిణి, వర్షిణిప్రియ, జి.రాణి, మోనిక, మహిమ వర్షిణి, పద్మశ్రీ, నీలిమ, బేబీసత్య, శ్వేత, వినీల, గంగోత్రి, బాలురు కార్తీక్, క్రాంతి కుమార్ రెడ్డి, జగదీశ్వరరెడ్డి, ప్రేమ్‌కుమార్, జేడీఎస్ఎస్ రెడ్డి, శివగణేష్, సూర్యదీప్ కౌషిక్, అనిల్‌కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ జూడో కోచ్ శేషగిరి, హైస్కూల్ హెచ్ఎం ప్రభాకరశర్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ భారతలక్ష్మి, పీఈటీ ఉమవాణిశ్రీ, పీడీ సింహాద్రిరావు, పీఈటీ చిన్నయ్య తదితరులు అభినందించారు.

అక్టోబర్ 29న రాజమహేంద్రవరంలో బీసీ గర్జన

దానవాయిపేట(రాజమహేంద్రవరం) : బీసీ సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగా అక్టోబర్ 29న రాజమహేంద్రవరంలో బీసీ గర్జనను నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు నరవ గోపాలకృష్ణ తెలిపారు. ఈ తీర్మానాన్ని గుంటూరులో జరిగిన 13 జిల్లాల సమావేశంలో ఏకగ్రీవంగా అమోదించినట్టు తెలిపారు. స్థానిక వీఎల్‌పురంలో మార్గాని ఎస్టేట్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని సుమారు ఐదు లక్షల మంది ఈ సభకు తరలివస్తారని వెల్లడించారు. కాపులను బీసీల్లో చేర్చితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేసేందుకు బీసీ సంఘాలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

నేడు అన్నవరం దేవస్థానం హుండీల లెక్కింపు

అన్నవరం : ఆగస్టు నెలకు సంబంధించి అన్నవరం దేవస్థానం హుండీలను లె క్కింపు గురువారం నిర్వహించనున్నారు. దేవస్థానంలోని శ్రీసత్యదేవుని నిత్యకల్యాణమండపంలో ఈ హుండీలను తెరిచి లెక్కిస్తారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి ఈ లెక్కింపు జరగనుందని అధికారులు తెలిపారు. దేవస్థానం సిబ్బంది, వ్రతపురోహితులు, నాయీబ్రాహ్మణులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఇన్‌చార్జి ఈఓ ఈరంకి జగన్నాథరావు ఆదేశించారు.

93.33 శాతం ఎంఆర్ వ్యాక్సిన్ పూర్తి

డీఎంహెచ్‌వో

కాకినాడ వైద్యం: జిల్లాలో తొమ్మిది నెలల వయసు నుంచి పదిహేనేళ్ల వయసుగల 11,29,359 లక్షల మంది విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వేసి 93.3 శాతం మేర లక్ష్యాన్ని సాధించినట్టు డీఎంహెచ్ఓ డాక్టర్ కె.చంద్రయ్య బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రారంభమైందని, సెప్టెంబర్ 8వ తేదీ వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ ఇంకా వేయించుకోని వారు పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో వేయించుకోవాలని కోరారు. వీటితో పాటూ ప్రభుత్వ ఆసుపత్రులతో పాటూ పట్టణాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో వేయించుకోవాలని కోరారు. ఆగస్టు 29 నాటికి రాష్ట్రంలోనే జిల్లా ఎంఆర్ వ్యాక్సిన్ వేయడంతో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ప్రాణాంతక వ్యాధుల నుంచి బయటపడేందుకు తప్పనిసరిగా పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పుట్టగొడుగులతో లాభాలు

రామచంద్రపురం రూరల్ (రామచంద్రపురం) :

పుట్టగొడుగుల పరిశ్రమ ద్వారా లాభాలు పొందొచ్చని రామచంద్రపురం వ్యవసాయ అధికారి టీవీఆర్ మణిదీప్ పేర్కొన్నారు. పుట్టగొడుగుల కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీలు కూడా ఇస్తుందన్నారు. ఇవి శిలీంధ్ర జాతికి చెందిన మొక్కలు. ముత్యపు చిప్ప, వరిగడ్డి, తెలగుండీ, పాలమీగడ వంటి రకాలు ఉన్నాయి. ముత్యపు చిప్ప పుట్టగొడుగులు ఉష్ణ, సమశీతోష్ణ మండలాల్లో పెంచడానికి అనుకూలం.

కావాల్సిన వసతులు

పుట్టగొడుగుల కేంద్రం ఏర్పాటుకు చిన్న పాటి పాక లేదా గది, వెదురు, చెక్క లేదా ఇనుముతో చేసిన అరలు, 60 సెంటీమీటర్ల పొడవు, 30 సెంటీమీటర్ల వెడల్పు, 70–100 మందం గల ప్లాస్టిక్ సంచులు, దారం, ప్లాస్టిక్ ట్రేలు, గోతం, పట్టాలు, డెటాల్ ద్రావణం, ఫాలిడాల్ లేదా లిండేన్‌పౌడి, అవసరం. పుట్టగొడుగు విత్తనం(స్పాన్) తయారు చేసేందుకు తల్లి స్పాన్ (పరీక్ష నాళికలో స్పాన్), ప్రెషర్‌కుక్కర్ లేదా ఆటోక్లేవ్, ఇనాక్యులేషన్ వంటి వాటితో పగిలిన జొన్న గింజలు, ఆరోగ్యవంతమైన గోధుమలు ఎంచుకుని మంచినీటిలో కడిగి 30 నిమిషాలు ఉడకబెట్టాలి. ఉడకబెట్టిన పదార్థానికి 20 గ్రాముల కాల్షియం కార్బొనేట్ పొడిని కలపాలి.



ప్లాస్టిక్ సంచుల్లో పెరుగుతున్న పుట్టగొడుగులు

ఈ మిశ్రమాన్ని ముందుగా ఏర్పాటు చేసుకున్న స్పాన్ సీసాల్లో లేదా ప్లాస్టిక్ సంచుల్లో మూడో వంతు వరకు నింపి శుభ్రమైన దూదితో గట్టిగా మూతపెట్టాలి. సీసాలు లేదా ప్లాస్టిక్ సంచులను దారంతో గట్టిగా కట్టాలి. ఇలా కట్టిన పాత్రలను 15 పౌండ్ల పీడనం వద్ద ఆటోక్లేవ్‌లో గంటన్నరపాటు ఉంచి ఆ తరువాత శుభ్రపర్చిన స్పాన్లను ఇనాక్యులేషన్ చేయడానికి అతినీలలోహిత బల్బులు లేదా సారాదీపం వద్ద ఉంచాలి. 10 నుంచి 15 రోజుల పాటు 24 నుంచి 28 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉంచాలి. అనంతరం సీసాను బాగా గుండ్రంగా వేగంగా తిప్పితే శిలీంధ్ర దారాలు ముక్కలై గింజలకు అంటుకుంటుంది. ఈ మిశ్రమాన్ని చల్లని వాతావరణంలో ఉంచి వాడుకోవడానికి సిద్ధం చేసుకోవాలి.

పెంచే విధానం



ఎండు గడ్డి 3 నుంచి 4 సెంటీమీటర్ల పొడవులో ముక్కలుగా చేసి మంచినీటిలో 12 నుంచి 14 గంటలు నానబెట్టాలి. ఆ తరువాత నీటిని తీసివేసి గడ్డి ముక్కలను మరిగే నీటిలో 20 నుంచి 20 నిమిషాలు ముంచి తీయడం ద్వారా శుద్ధి చేసుకోవాలి. శుభ్రపర్చి ట్రేలో వేసుకుని విత్తనాన్ని(స్పాన్) కలిపి మైనపు సంచుల్లో ఐదు సెంటీమీటర్ల ఎత్తున శుద్ధి చేసిన గడ్డిని పరిచి దానిపై పిడికెడు విత్తనాన్ని చల్లాలి. ఈ విధంగా నాలుగైదు వరుసల్లో వేసిన తరువాత సంచి మూతిని దారంతో కట్టాలి. ఈ రకంగా తయారు చేసుకున్న మైనపు దిండులను చెక్క అరల్లో లేదా తాళ్లతో తయారు చేసిన ఉట్లలో అమర్చాలి. గది చుట్టూ గోతాలను వేలాడదీసి వాటిని క్రమం తప్పకుండా నీటితో తడపాలి. దిండ్లు తయారు చేసిన 12 నుంచి 15 రోజుల వ్యవధిలో శిలీంధ్రం గడ్డి ముక్కలను అల్లుకుని తెల్లటి ముద్దలా అవుతుంది. ఈ దశలో మైనపు సంచుల నుంచి దాన్ని వేరుచేయడం ద్వారా మూడు, నాలుగు రోజుల్లో గుండు సూది తలలా పుట్టగొడుగులు బయటకు వస్తాయి. వీటిని రెండు, మూడు రోజులు ఎదగనివ్వాలి. ఒక్కో దిండు నుంచి ఒకట్నుంచి నాలుగు సార్లు కిలో నుంచి రెండు కిలోల వరకు పుట్టగొడుగులు వచ్చే అవకాశముంది.

టీవీఆర్ మణిదీప్, రామచంద్రపురం వ్యవసాయ అధికారి

7న చలో గన్నవరం



చలో గన్నవరం కార్యక్రమ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాకినాడ సిటీ : రైతు సమస్యలపై సెప్టెంబర్ 7వ తేదీన చలో గన్నవరం కార్యక్రమాన్ని చేపట్టి రైతు సాధికార సంస్థ వద్ద ఆందోళన నిర్వహించనున్నట్టు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో చలో గన్నవరం కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు వ్యవసాయ రుణాలు మొత్తం మాఫీ చేస్తానని, బకాయిలు కట్టవద్దని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత లక్ష్యాన్ని కుదించి విడతలుగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ మేరకు ఒకే దఫాగా పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కా శ్రీనివాసరావు, ఏఐటీయూసీసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తోకల ప్రసాద్, నాయకులు పెదిరెడ్డి సత్యనారాయణ, జుత్తుకకుమార్ పాల్గొన్నారు.

బీచ్ రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు

కాకినాడ సిటీ : విశాఖపట్నం–చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా కాకినాడ పోర్టు నుంచి విశాఖపట్నం వరకు ఎన్‌హెచ్–16ను కలుపుతూ నాలుగు లైన్ల బీచ్ రోడ్డు విస్తరించనున్నట్టు రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. ఈ మేరకు ఏపీ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా సత్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్సల్‌టెన్సీ సంస్థ డీపీఆర్ తయారు చేస్తున్నట్టు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌అండ్‌బీ శాఖ ప్రతిపాదనల ప్రకారం వాకలపూడి లైట్ హౌస్ నుంచి నేమాం వరకు నూతన బైపాస్ రోడ్డు, అక్కడి నుంచి సముద్రతీరం వెంబడి ఆరులైన్ల రోడ్డు, 4.3 కిలోమీటర్ల మేర వంతెన, ఉప్పాడ–అమీనాబాద్– కోనపాపపేట గ్రామాలకు బైపాస్ రోడ్డు నిర్మిస్తారన్నారు. ఇందులో భాగంగా వివిధ గ్రామాల నుంచి భూమిని సేకరించే విషయంలో ప్రజలకు చెందిన భవనాలు, స్థలాలు, ఇతర ఆస్తులకు నష్టం కలగకుండా చూడాలని, తొండంగి మండలంలోని పెరుమాళ్లపురం జంక్షన్‌కు బైపాస్ రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు పరిశీలించాలని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సీఎస్ఎన్ మూర్తి, సత్ర సంస్థ ప్రతినిధులను ఆదేశించినట్టు తెలిపారు.

రేపటి నుంచి సబ్ జూనియర్స్ ర్యాంకింగ్ టోర్నీ

29 రాష్ట్రాల నుంచి 2,500 మంది క్రీడాకారులు హాజరు



షటిల్ కోర్టును పరిశీలిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ దామోదర్, చిత్రంలో తేతలి నారాయణరెడ్డి

బాలాజీచెరువు (కాకినాడ సిటీ) : సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకూ కాకినాడలో జరిగే ఆల్‌ఇండియా సబ్ జూనియర్స్ ర్యాంకింగ్ షటిల్ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ టోర్నమెంట్ అండర్ 13, అండర్ 15 విభాగంలో సింగిల్, డబుల్ విభాగాల్లో బాలికలు, బాలురకు పోటీలు నిర్వహించనున్నారు. పోటీలలో ప్రతిభ చూపిన వారికి రూ.ఐదు లక్షల బహుమతితో పాటు జాతీయ స్థాయి చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈ పోటీలు జేఎన్‌టీయూకే స్టేడియంతో పాటు జిల్లా క్రీడా మైదానంలో నిర్వహిస్తుండగా పోటీలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, క్రీడాశాఖమంత్రి అచ్చెయ్యనాయుడు, శాసనమండలి వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రమ్మణ్యం ప్రారంభిస్తారని బ్యాడ్మింటన్ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్ తేతలి నారాయణరెడ్డి తెలిపారు. స్టేడియం ఏర్పాట్లను బుధవారం సాయంత్రం జిల్లా అడిషనల్ ఎస్పీ దామోదర్, జేఎన్‌టీయూకే స్పోర్ట్ కౌన్సిల్ కార్యదర్శి శ్యామ్ కుమార్, స్పర్జన్‌రాజు, నారాయణరెడ్డి పర్యవేక్షించారు.

జీఎస్‌టీపై అవగాహన అవసరం



క్రెడయ్ సమావేశంలో మాట్లాడుతున్న ఫల్గుణకుమార్

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ) : కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న జీఎస్‌టీపై అవగాహనతో వ్యాపారస్తులు లావాదేవీలను నిర్వహిస్తే ప్రభుత్వం నుంచి ఏ విధమైన ఇబ్బందులు ఉత్పన్నంకావని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఇ.ఫల్గుణకుమార్ (తిరుపతి) అన్నారు. క్రెడయ్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక హోటల్‌లో బుధవారం జరిగిన జీఎస్‌టీ అవగాహన సదస్సులో ఫల్గుణకుమార్ మాట్లాడుతూ స్థిరాస్తుల లావాదేవీలలో కొత్త జీఎస్‌టీ చట్టం అనేక రకాలుగా పన్ను మదింపు సూచించిందన్నారు. సరైన అవగాహనతో ప్రతి చిన్న లావాదేవీని ఈ పన్ను పరిధిలో తెచ్చినప్పుడే అటు వ్యాపారస్తులకు, టు వినియోగదారులకు పన్ను భారం తగ్గుతుందన్నారు. నివాసయోగ్య గృహనిర్మాణం, అమ్మకానికి ముందే కుటుంబ సభ్యులకు భాగపరిష్కారంగా, బహుమతిగా ఇవ్వడం, ఆస్తి అభివృద్ధికి ఖర్చు పెట్టడం వంటి విషయాలలో కొత్త పన్ను మినహాయింపు కలిగించిందని చెప్పారు. క్రెడయ్ కాకినాడశాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్, రాష్ట్రకమిటీ ఉపాధ్యక్షుడు గారపాటి రాయుడు, కార్యదర్శి ఎ.కృష్ణమోహన్, కోశాధికారి పురం రాంబాబు, ఉపాధ్యక్షుడు వీఎస్ ప్రసన్న, రోటరీ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు ఉదయభాను, సభ్యులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు ప్రారంభించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్తికేయ మిశ్రా



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ సిటీ : అందరికీ ఇళ్లు పథకం క్రింద పట్టణ ప్రాంతాల్లో చేపట్టిన గృహాలకు లబ్ధిదారుల రిజిస్ట్రేషన్, బ్యాంకు రుణాల లింకేజీ, లేఅవుట్‌లు, టైప్ డిజైన్ ప్రక్రియను పూర్తి చేసి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్‌లు, ఆర్‌డీవోలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి గృహనిర్మాణాల సన్నాహక చర్యల పురోగతిని సమీక్షిం చారు. జిల్లాలో ఈ పథకం కింద ఎనిమిది పట్టణాల్లో చేపట్టిన కాలనీల పనులు రానున్న 15 రోజుల్లో ప్రారంభం కావాలని, అప్రోచ్ రోడ్‌లు, ఇతర సమస్యలు పరిష్కరించి నిర్మాణ ఏజెన్సీకి స్థలాలను సత్వరం అప్పగించాలని ఆర్‌డీవోలను ఆదేశించారు. నిర్మాణ పనుల ఏజన్సీ సంస్థ కాలనీల లేఅవుట్‌లు, డిజైన్లను సిద్ధం చేయాలని, వాటిని కమిషనర్‌లు గుడా, డీటీసీపీ సంస్థలకు ప్రతిపాదించి అనుమతులు పొందాలన్నారు. ఈ సమావేశంలో టిడ్కో ఎస్ఈ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ పురోగతిపై సమీక్ష

ఎంపీడీవోలు, మండల దత్తత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓడీఎఫ్ గ్రామాల లక్ష్య సాధన పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. మండల, గ్రామాల వారీగా నిర్మించ వలసిన వ్యక్తిగత మరుగుదొడ్ల సంఖ్యను ఏడు రోజుల్లో ఎంపీడీవోలు సరిచూసుకుని కచ్చితంగా నిర్ధారించాలన్నారు. జేసీ–2 జే.రాధాకృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ–క్రాపు బుకింగ్ తప్పనిసరి

ఖరీఫ్ వరి పంటకు సంబంధించి ఈ–కాపు బుకింగ్ తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి వ్యవసాయ, మైక్రో ఇరిగేషన్ అధికారులతో మండల వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.

బొంక్కుసారచేపను సంరక్షించుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఇగ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ) : బొక్కు సారచేపను సంరక్షించుకోవాలని, భారత ప్రభుత్వం పెద్దపులితో సమానంగా బొక్కు సారచేపను పరిరక్షిస్తుందని జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అన్నారు. జేఎన్‌టీయూకేలో బుధవారం ఇగ్రీ ఫౌండేషన్, ఆటవీశాఖ, మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ బొక్కుసార చేప దినోత్సవం జరిగింది. జేసీ మాట్లాడుతూ బొక్కు సార చేప అంతరించిపోకుండా రక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేశాయన్నారు. మత్స్యకారుల వలకు ఈ చేప తగిలినప్పుడు వలను కత్తిరించి దాన్ని సముద్రంలోకి వదిలేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. వలలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఇస్తుందని, 41 తీర గ్రామాల్లో వారం రోజులు బొక్కుసారచేపపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మత్స్య శాఖ డీడీ పి.కోటేశ్వరావు, డీఎఫ్ఓ ప్రభాకరరావు, కోరమండల్ యూనిట్ హెడ్ జ్ఞానసుందరం, ఇగ్రీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రాజమహేంద్రవరం మన లక్ష్యం

కంబాలచెరువు : రాజమహేంద్రవరాన్ని స్వచ్ఛనగరంగా తీర్చిదిద్దేందుకు పాలకమండలి, అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోందని మేయర్ పంతం రజనీ శేషసాయి అన్నారు. దీనిలో భాగంగా లింగంపేటలో కార్పొరేషన్ సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఓం రమా సాయిరామ్ మహిళా సమాఖ్య సంఘం కొనుగోలు చేసిన ప్లాస్టిక్ డబ్బాలను ప్రజలకు అందజేశారు. మేయర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా గుర్తించాలన్నారు. తడి చెత్త, పొడిచెత్త వేరుచేయడంపై అవగాహన కల్పించారు.

ఎస్‌కేవీటీ కళాశాలలో క్రీడా దినోత్సవం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రమాదేవి

కంబాలచెరువు : హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ 112వ జయంతిని పురస్కరించుకుని కందుకూరి రాజ్యలక్ష్మి స్త్రీల కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ స్ఫూర్తిని, దేశాభిమానాన్ని నేటి విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పద్మిని, డాక్టర్ మేజర్ కళ్యాణి, డాక్టర్ బి.అనూరాధ సూర్యకుమారి, బీవీబీ.లక్ష్మి, కుమారి, కె.సావిత్రి పాల్గొన్నారు.

అలరించిన భరతనాట్యం


గాయత్రీ నృత్యకళానికేతన్ విద్యార్థినుల భరతనాట్యం

రాజమహేంద్రవరం కల్చరల్ : రాజమహేంద్రి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పుష్కరాలరేవు వద్ద జరుగుతున్న గణపతి నవరాత్ర ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీగాయత్రీ నృత్యకళానికేతన్ ఆధ్వర్యంలో జరిగిన భరతనాట్యం ప్రేక్షకులకు కనువిందు చేసింది. కళానికేతన్ వ్యవస్థాపకురాలు గాయత్రీ పట్నాయక్ పర్యవేక్షణలో 17మంది విద్యార్థినులు వినాయక కౌత్వం, దశావతారాలు, శివస్తుతి తదితర అంశాలను ప్రదర్శించారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసేవరకు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలు, వైఎస్సార్ సీపీ నేత జక్కంపూడి విజయలక్ష్మి తెలిపారు.

అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలి

కోటగుమ్మం : గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అన్నిశాఖలూ సమన్వయంతో పనిచేయాలని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వి.విజయరామరాజు అన్నారు. వివిధ శాఖల అధికారులతో తన కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. గోదావరి మార్కండేయ స్వామి ఆలయం (పాత ఇసుక రేవు) ప్రాంతంలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రూరల్ ప్రాంతాలమైన సీతానగరం, కోరుకొండ, ఆలమూరు, కడియం, రాజానగరం, ఆయా మండలాలకు సంబంధించి స్థానికంగా గణేష్ విగ్రహ నిమజ్జనానికి ఏర్పాటు చేయాలి. రాజమహేంద్రవరం రూరల్‌కు సంబంధించి రామపాదాలరేవు (ధవళేశ్వరం), అర్బన్‌కు మార్కండేయస్వామి రేవు మాత్రమే నిమజ్జనానికి అనుమతించినట్టు స్పష్టం చేశారు.

యువకుడిపై పోలీసుల దాడి

రాజమహేంద్రవరం క్రైం : స్టేడియం రోడ్డులోని బైక్‌ల ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్న దుర్గా ప్రసాద్ బుధవారం తన ఫైనాన్స్ కంపెనీలో మోటారు సైకిల్‌ను రిపేరు నిమిత్తం తీసుకువెళుతున్నాడు. స్టేడియం రోడ్డులోని ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై.. దుర్గా ప్రసాద్ ను ఆపి మోటారు సైకిల్ రికార్డులు చూపించమన్నారు. అయితే ప్రసాద్ తాను ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్నానని, మోటారు సైకిల్ రిపేరు నిమిత్తం తీసుకువెళ్తున్నట్లు తెలిపాడు. ఈ నేపథ్యంలో ఘర్షణ జరిగిన ఎస్సై, మరో కానిస్టేబుల్ కలిసి దుర్గా ప్రసాద్‌పై దాడి చేశారు.

3 నుంచి ఇంటింటికీ నవరత్నాలు

- వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు
- పార్టీ నగర కార్యాలయంలో సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ సిటీ కో అర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు

దానవాయిపేట :

పేదవాడి అభ్యున్నతికి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పథకాలపై సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 9 వరకు ఇంటింటికీ ప్రచారం చేపడుతున్నట్టు ఆ పార్టీ సిటీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తెలిపారు. బుధవారం సాయంత్రం జాంపేటలోని పార్టీ నగర కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి వారిని మోసగించిందని విమర్శించారు. నవరత్నాలు పథకాలపై ప్రతిరోజూ నాలుగు డివిజన్లలో ప్రచారం నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 10వ తేదీన నవరత్నాలు ప్లీనరీ సమావేశాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆ కార్యక్రమంలోనే పోలింగ్ బూత్ కన్వీనర్లను నియమిస్తామన్నారు. సమావేశంలో పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దంగేటి వీరబాబు, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు వాకచర్ల కృష్ణ, తామాడ సుశీల, వివిధ విభాగల రాష్ట్ర, జిల్లా కమిటీ కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు పోలు కిరణ్ మోహన్ రెడ్డి, గుర్రం గౌతమ్, మార్తి నాగేశ్వరరావు, మాసా రామ్‌జోగ్, గుదే రఘు నరేష్, ఆముదాల పెద్దబాబు, నాయకులు అడపా హరి, కోడి కోటా, కాటం రజనీ కాంత్, మజ్జి అప్పారావు, ఉప్పాడ కోటారెడ్డి, పెంకే సురేష్, ప్రసాద్, నీలం గణపతి పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలుపు బాబు పాలనకు గీటురాయి కాదు

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు చంద్రబాబు పాలనకు గీటురాయి కాదని, ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమని రౌతు సూర్యప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2004–14 మధ్య జరిగిన ఉపఎన్నికల్లో టీడీపీ ఒక్కచోట కూడా విజయం సాధించలేదని గుర్తుచేశారు. నంద్యాల విజయం కోసం టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు కుల,మత, వర్గాల వారీగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారని విమర్శించారు. టీడీపీ గెలుపు ధనస్వామ్య పద్ధతిలో జరిగిందన్నారు. చంద్రబాబుకు దమ్ముంటే వైఎస్సార్ సీపీ గుర్తుపై గెలిచి, పార్టీ ఫిరాయించిన 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు సిద్ధపడాలని ఆయన అన్నారు.

క్వారీ ఏరియా రైతుబజార్ పరిశీలన


రైతుబజార్‌ను పరిశీలిస్తున్న శామ్యూల్ ఆనంద కుమార్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం సిటీ) : క్వారీప్రాంతంలోని రైతుబజార్‌ను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ శామ్యూల్ ఆనందకుమార్ బుధవారం రాత్రి పరిశీలించారు. ప్రతి షాపును పరిశీలించి రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లిపాయలు నాణ్యమైనవి అందిస్తున్నారా లేదా స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతుబజార్ శుభ్రంగా ఉందని అభినందించారు. రైతుబజార్‌లో షాపుల్లో ట్రేలు ఏర్పాటు చేసి కూరగాయలు వినియోగదారులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని ఎస్టేట్ ఆఫీసర్ భాస్కర్‌కు సూచించారు. అనంతరం రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని పరిశీలించారు. విశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్ఆర్‌జీ చౌదరి, రైతుబజార్ల సీఈవో రామచంద్రరావు ఆయన వెంట ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతి నిమజ్జనం


ఆర్యాపురం సత్యనారాయణస్వామి గుడి పక్క వీధిలో ..

రాజమహేంద్రవరం కల్చరల్ : గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఊపందుకోంది. బుధవారం పలు విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, ఇసుక ర్యాంపు వద్ద గోదావరి జలాలలో నిమజ్జనం చేశారు. తీన్‌మార్ నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ విగ్రహాలను వివిధ వాహనాలపై గోదావరికి వద్దకు తీసుకువచ్చారు. బుధవారం సుమారు 60 విగ్రహాల వరకు నిమజ్జనం జరిగిందని అధికారులు తెలిపారు.


ఊరేగుతున్న గణనాథుడు


గోదావరిలో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

4న విజయ మెజెస్టిక్ మెగా కిట్టీ పార్టీ


మాట్లాడుతున్న బచ్చు విజయ

తాడితోట : సెప్టెంబర్ నాలుగో తేదీ సోమవారం ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ బి.విజయ, లీలా ఈవెంట్స్ పతాకంపై రివర్ బే ఆహ్వానం హాల్లో మెగా కిట్టీ పార్టీ జరుగుతుందని నిర్వాహకురాలు విజయ బచ్చు తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల్లో ఉత్సాహాన్ని, చైతన్యాన్ని పెంపొందించేందుకు, వారిలో వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపకల్పన చేశామన్నారు. విజయాస్ మెజెస్టిక్ కిట్టీ మోగా సంబరాలు పేరిట ఈ సమ్మేళనం జరుగుతుందన్నారు. వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామన్నారు. బంపర్ డ్రాలో భాగంగా మెగాప్రైజ్ గా డాట్ సన్ రెడీ కార్ అందజేస్తామన్నారు.

అన్నమాచార్య కీర్తనల పోటీలు

రాజమహేంద్రవరం కల్చరల్ : రోటరీ న్యూజనరేషన్ యూత్ యాక్టివిటీస్ కార్యక్రమాలలో భాగంగా ఆనం రోటరీ హాలులో జరిగిన అన్నమాచార్య కీర్తనల పోటీలలో ఎల్‌కేజీ నుంచి డిగ్రీ వరకు చదువుతున్న 140 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు సెప్టెంబర్ 9వ తేదీన బహుమతి ప్రదానం జరుగుతుంది. రొటేరియన్ పట్టపగలు వెంకట్రావు, సీతారాం మహేశ్వరి పాల్గొన్నారు. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పట్టపగలు ప్రకాశరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు.

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠి

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d

35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.
పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ
అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు
1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			



పి. నీలకంఠయ్య
జెడ్‌పీహెచ్‌ఎస్,
కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు. ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు - 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు-10 మార్కులు
3) ప్రయోగశాల పనులు - 10 మార్కులు
4) లఘు పరీక్ష-20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందు కోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ - పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K
Director,
DBS, Hyderabad

M

B
POs, Clerks
d
B
A
Special

1 . man maThe Bankingy Ombudsman reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set upWho among the follow the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)? V
a) GOI
b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing canWho among the follo issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanceAs per the latest audited sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt notCompensation amount exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per the existing Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

. G

7 . 500 wiCurrency note of Rs. have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 . forms areWhich of the following used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

n

9 . N CARDIf the fourth letter of PAN is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

a n
w
10 registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12 a Non-Banking Finance Company should be Rs._______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13 ds for: In NRE account "R" stands for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

a n
14 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
A
a) Irrigation & water supply
k
a b) Electrification r c) Housing
The validity of the GST
d) Telecommunication & connectivity
e) All the above


15 . The Headquarters of Tra
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

Net Owned Funds of

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c

గుర్తించండి



- raft
- hike
- kiwi
- branch
- sweater
- teacher
- lolipop
- log

b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



తెలుసా!


డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



రైతుల వెతలపై 'అన్నదాతా సుఖీభవ'

- ప్రముఖ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి
- ఏలేశ్వరం నగర పంచాయతీలో సన్నివేశాల చిత్రీకరణ



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్.నారాయణమూర్తి

ఏలేశ్వరం (ప్రత్తిపాడు) : రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, అన్నదాతను ఆదుకోవాలనే నేపథ్యంలో నిర్మిస్తున్న స్నేహచిత్ర పిక్చర్స్ వారి 'అన్నదాతా సుఖీభవ' చిత్రం షూటింగ్ పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతున్నది. ప్రముఖ నటుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి దర్శకత్వ, నిర్మాణాలతో పాటు పలు బాధ్యతలు నిర్వహిస్తున్న చిత్రం షూటింగ్ స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగింది. పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి విలేకరులతో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడిన రైతులకు గిట్టుబాటు ధర రా క ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. అప్పులు పెరిగిపోవడంతో ఈ విపత్కర పరిస్థితి ఏర్పడిందన్నారు. 'అన్నదాతా సుఖీభవ' పోయి 'అన్నదాతా దుఃఖీభవ'గా మారిందన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల మేరకు రైతులను ఆదుకోవాలన్నారు. ఉద్యోగులకు నెలకు కోట్లు, లక్షలు, వేలల్లో జీతాలు వస్తున్నా రైతులకు కనీస వేతనం లేదన్నారు. ఈ అంశాలపైనే తన 32వ చిత్రం తీస్తున్నానని తెలిపారు. చిత్రంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పైల సత్యనారాయణ నటిస్తున్నారన్నారు. సినిమా షూటింగ్‌కు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ పైల, నటీనటులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

వందే సంస్కృత మాతరమ్..

» మహా మహోపాధ్యాయ దోర్బల ప్రభాకరశర్మ » దేవభాషపై ఆ భాషలోనే సంపూర్ణ ప్రసంగం

రాజమహేంద్రవరం కల్చరల్ :

'వదామి సంస్కృతం నిత్యమ్-పఠామి సంస్కృతం సదా-ధ్యాయామి సంస్కృతం సంయత్-వందే సంస్కృత మాతరమ్'..మహా మహోపాధ్యాయ, కొవ్వూరు గీర్వాణ విద్యాపీఠం విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ దోర్బల ప్రభాకరశర్మ ప్రభుత్వ అటానమస్ కళాశాల సంస్కృత విభాగం విద్యార్థులతో ప్రమాణం చేయించిన శ్లోకం ఇది. ప్రసంగతరంగిణి సాంస్కృతిక సంస్థ, కళాశాల సంస్కృత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ఆడిటోరియంలో ప్రభాకరశర్మ సంస్కృత భాషా వైశిష్ట్యంపై పూర్తిగా సంస్కృతంలో ప్రసంగించి, విద్యార్థులను ఆకట్టుకున్నారు. 'శ్రవణానక్షత్రంతోకూడిన చంద్రుడు ఉన్న పౌర్ణమి ఏర్పడే మాసాన్ని శ్రావణమని, కృత్తికానక్షత్రంతో కూడిన చంద్రుడు ఉండే పున్నమి ఏర్పడే నెలను కార్తికమని, అశ్వనీనక్షత్రంతో కూడిన చంద్రుడు ఉన్న పౌర్ణమి ఏర్పడే మాసాన్ని ఆశ్వయుజమాసమని మనం వ్యవహరిస్తాం. ఈ హేతుబద్ధత జనవరి, ఫిబ్రవరి నెలలకు ఎక్కడిది?' అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులతో సంస్కృత శ్లోకాలు, వాటి భావాలను సంస్కృతభాషలోనే చెప్పించారు. 'వినాయక చవితి సినిమా పాటలు పాడుకోవడానికా? ప్రకృతిని పూజించడానికా? మృత్తికాగణేశ ప్రతిమలను వాడాలా? క్లేతో చేసిన ప్రతిమలను వాడాలా?' ఇలా అనేక ప్రశ్నలను సంస్కృతభాషలో విద్యార్థులకు వేసి, ఆ భాషలోనే సమాధానాలు రాబట్టారు. కొల్లూరి శ్రీహరిప్రియ అనే విద్యార్థిని దేవభాషలో ప్రసంగించి ఆకట్టుకుంది.



విద్యార్థులతో సంస్కృత శ్లోకాలను, వాటి భావాన్ని చెప్పిస్తున్న దోర్బల ప్రభాకరశర్మ

సత్యవాక్కే..మనసును గెలిచే 'రామ'బాణం

'మనం సత్యవాక్కుతో ప్రజలను వశపరుచుకోవాలి, ప్రలోభాలతో కాదు, ఇదే మనకు రామాయణం ఇస్తున్న సందేశ'మని 'జ్ఞాన సరస్వతి', ప్రముఖ జ్యోతిష, వాస్తు పండితుడు డాక్టర్ ప్రభల సుబ్రహ్మణ్యశర్మ న్నారు. రామాయణం, అయోధ్యకాండ 12వ సర్గలోని 'సత్యేన లోకాన్ జయతి' అన్న శ్లోకభావాన్ని వివరిస్తూ, సత్యవాక్కుతో శ్రీరాముడు ప్రజల మనస్సులను గెలుచుకునేవాడని దశరథుడు కైకతో అన్న మాటలను వివరించారు. సమగ్ర విజ్ఞాన గంగ సంస్కృతభాషని, విజ్ఞానశాస్త్రమంతా ఈ భాషలోనే ఉన్నదని అన్నారు. 'వేదాంత, వైద్య, రసాయనిక, గణిత శాస్త్రాలకు ఈ భాష పుట్టినిల్లు, దశాంశ గణిత పద్ధతిని ప్రపంచానికి తెలియచేసింది భారతదేశమే'నని పేర్కొన్నారు. కళాశాల సంస్కృతాచార్యులు రాయప్రోలు కామేశ్వరశర్మ స్వాగత వచనాలు పలికారు. వైస్ ప్రిన్సిపాల్ హరిశ్చంద్రప్రసాద్ ప్రసంగించారు. డాక్టర్ ప్రభల శ్రీవల్లి వందన సమర్పణ చేశారు.

కన్నా ఆశ్రయ్ సేవలు అభినందనీయం

ప్రముఖనటుడు 'శుభలేఖ' సుధాకర్

మధురపూడి (రాజానగరం) : ప్రముఖ నటుడు 'శుభలేఖ' సుధాకర్ ఎయిర్‌పోర్టు సమీపంలోని కన్నా ఆశ్రయ్ ఫౌండేషన్‌ను బుధవారం సందర్శించారు. ఆశ్రయ్‌లోని మానసిక విద్యార్థుల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకురాలు గండి శకుంతలాదేవి, సిబ్బంది సేవలను అభినందించారు. కొద్దిసేపు విద్యార్థులు, సిబ్బందితో ముచ్చటించారు. ఆవరణలోని స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. శకుంతలాదేవి సుధాకర్‌ను దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.



'శుభలేఖ' సుధాకర్‌ను సత్కరిస్తున్న శకుంతలాదేవి

అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు

మడికి విద్యార్థులు

ఆలమూరు (కొత్తపేట) : ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ శ్రీసాయి స్పోర్ట్స్ అకాడమీ స్టేడియంలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి స్టూడెంట్స్ ఒలింపిక్స్ కబడ్డీ పోటీల్లో స్థానిక విద్యార్థులు అల్లంపల్లి బాలమురళి, కొత్తపల్లి దుర్గారావు పాల్గొని బంగారు పతకాలు సాధించారు. రాజమహేంద్రవరంలోని ఒక ప్రయివేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వీరు ఈ ఏడాది ఫిబ్రవరిలో మచిలీపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా తరపున హాజరై అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఔరంగాబాద్ పోటీల్లో నాకౌట్ దశలో తెలంగాణ ఏ,బీ, ఆంధ్రప్రదేశ్ బీ జట్లపై, సెమీఫైనల్‌లో మహారాష్ట్రపై గెలుపొంది ఫైనల్‌కు అర్హత సాధించారు. ఈనెల 28న జరిగిన ఫైనల్ పోటీల్లో హర్యానా జట్టుతో హోరాహోరీగా తలపడి విజయం సాధించారు. ఈ ఏడాది చివరిలో నిర్వహించనున్న అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో దేశం తరపున పాల్గొనేందుకు అర్హత సాధించారు. గెలిచిన బంగారు పతకాలతో నేడు స్వగ్రామం రానున్నారు.

వాలీబాల్‌లో జొన్నాడ విద్యార్థుల ప్రతిభ

కాగా జాతీయస్థాయి స్టూడెంట్ ఒలింపిక్స్ వాలీబాల్ పోటీల్లో జొన్నాడకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల మహారాష్ట్రలోని ఔరంగాబాద్ శ్రీసాయి స్పోర్ట్స్ అకాడమీ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ఆడిన జట్టులో జొన్నాడ విద్యార్థులు నార్గాని దుర్గారావు, ఆనెం దుర్గామణికంఠ ఉన్నారు. ఫైనల్ పోటీల్లో చివరి వరకూ పోరాడిన రాష్ట్ర జట్టు రజతపతకాన్ని గెలుచుకుంది. దుర్గారావు, మణికంఠలను పలువురు అభినందించారు.



జాతీయస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించిన బాలమురళి, దుర్గారావు

కాకినాడలో కూచిపూడిపై ఆనెం సంతకం

నర్తనం

- నగరంలో ఆ నాట్యానికి ఆద్యుడు ఆయనే..
- ఇంటికో నాట్యకారుడు ఉండాలనేది ఆయన లక్ష్యం


నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూతో ఆనెం లక్ష్మణరావు


స్త్రీ పాత్రలో నర్తిస్తున్న లక్ష్మణరావు


నాట్యాచార్యులు లక్ష్మణరావు

కాకినాడ కల్చరల్ : నగరంలో కూచిపూడి నృత్యానికి ప్రాణ ప్రతిష్ఠ చేసి విస్తృత ప్రచారం చేసిన ఘనత ఆనెం లక్ష్మణరావుకు దక్కుతుంది. ప్రతి ఇంటిలో కూచిపూడి నృత్యకళాకారుడు ఉండాలనేది దృఢ సంకల్పంతో ఆయన జీవించారు. కాకినాడలో నిర్వహించే ప్రతి ఉత్సవంలో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసి కూచిపూడి నృత్యానికి విశిష్టత తీసుకువచ్చారు. 1945లో శ్రీకాకుళం జిల్లా పుల్లేటి మామిడిపల్లి గ్రామంలో ఆనెం సన్యాసిరావు, నీలమ్మ దంపతులకు లక్ష్మణరావు జన్మించారు. తదనంతరం వీరి తల్లిదండ్రులతో కలిసి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో స్థిరపడ్డారు. ఆనెంకు చిన్నతనం నుంచి నాట్యమంటే ప్రీతి. అలనాటి కీలుగుర్రం, బాలరాజు చిత్రాల్లోని పాటలకు అనుగుణంగా నర్తించేవారు. అది చూసి తల్లిదండ్రులు దండించడంతో ఇంటి నుంచి పారిపోయి నాట్యాచార్య గంటా కనకరావు వద్ద శిష్యరికంలో చేరారు. ఫీజుకు, బతుకుదెరువుకు హోటల్‌లో సర్వర్‌గా, రైల్వే స్టేషన్‌లో పండ్లు విక్రయిస్తూ నాట్యం నేర్చుకున్నారాయన. 1972లో కాకినాడలో స్థిరపడ్డారు. నాట్యాచార్య కోరాడ నరసింహారావు పరిచయంతో వీరి దశ మారింది. దేశ, విదేశాల్లో కోరాడ బృందంతో అనేక ప్రదర్శనలు చేశారు. అప్పటి ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాష్ట్రపతులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, జాకీర్ హుస్సేన్, వీవీ గిరి సమక్షంలో ప్రదర్శనలు చేసి ప్రశంసలు పొందారు. 1972లో కాకినాడలో నటరాజ కళామండలి ప్రారంభించి ఎంతో మందికి కూచిపూడి శిక్షణ ఇచ్చి దేశ, విదేశాల్లో ప్రదర్శనలు ఇప్పించి కాకినాడ కీర్తిని ఇనుమడింపజేశారు. సాటి కళాకారులను సత్కరించే సంప్రదాయానికి ఆనెం శ్రీకారం చుట్టారు. భరత కళాప్రపూర్ణ పద్మశ్రీ డాక్టర్ నటరాజరామకృష్ణ, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, పద్మశ్రీ కోరాడ నరసింహారావులను 1977లో బంగారు సింహతలాటంతో సత్కరించారు. 1985లో ఈయనచే ఆయన 36 గంటల నృత్యప్రదర్శన చేశారు. అలాగే స్థానిక సూర్యకళామందిర్‌లో ఏప్రిల్ 13, 1985లో 75 గంటల పాటు నృత్య ప్రదర్శన చేసి ప్రపంచ రికార్డు సృష్టించారు. స్త్రీ వేషధారణలో ప్రేక్షకుల మదిని దోచేవారు. వీరి కృషికి పలు సంస్థలు భరతకళాభిజ్ఞ, తాండవలాస్య నృత్య చక్రవర్తి, నృత్య సామ్రాట్ వంటి బిరుదులతో సత్కరించాయి. మన సంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని ఖండాంతర వ్యాప్తి చేయాలనేది ఆయన ఆశయం. ఆయన 2008 ఆగస్టు 25న స్వర్గస్థులయ్యారు. ఇంతటి కీర్తి కలిగిన గురుదేవులు ఆనెం లక్ష్మణరావు శిష్యులు, ప్రశిష్యులు ఆయన గజ్జెల సవ్వడిని ఇప్పటికీ వినిపించేందుకు ఏటా నృత్యనీరాజనం చేస్తున్నారు. వంశపారంపర్యంగా ఈయన కుమారుడు ఆనెం ప్రసాద్ తీసుకొని కొనసాగిస్తు ఎంతో మందికి నాట్యరంగంలో శిక్షణ ఇస్తున్నారు. ఏటా ఆనెం లక్ష్మణరావు జీవిత కాల పురస్కారాలను కళారంగంలో ప్రముఖులకు ప్రదానం చేస్తున్నారు.



ఆధునిక సేద్యమే మునీంద్రుడి ధ్యానం


పశువులతో మమేకమవుతూ... (అంతరచిత్రం) ట్రేలో వరినారును పరిశీలిస్తున్న మునీంద్రరావు

ముమ్మిడివరం : అధునాతన వ్యవసాయం ఆయన విధానం. స్వతహాగా వ్యవసాయ కుటుంబానికి చెందిన పెద్దిరెడ్డి మునీంద్రరావు ముమ్మిడివరం గాడిలంకకు చెందినవారు. వ్యవసాయం వ్యయసాయమవుతున్న తరుణంలో సొంత భూమి 10 ఎకరాలున్నా మరో 20 ఎకరాల వరకూ కౌలుకు సాగు చేస్తున్న మోతుబరి ఆయన. వెదజల్లు, శ్రీవరి పద్ధతులలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. రైస్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (వరినాట్లు వేసే యంత్రం) వినియోగించి వెదజల్లు పద్ధతిలో ప్రస్తుత ఖరీఫ్ సాగును చేపట్టారు.

పశువులంటే ప్రేమ

ఆయనకు పశుసంపద వృద్ధిపై మక్కువ. పరిసర గ్రామాల్లో ఎక్కడ పొలం ఉన్నా అక్కడ పశువుల కొట్టం ఉంటుంది. దేశవాళీ పశువుల పెంపకం ఆయనకు ఇష్టం.



ఆక్వా సాగులోనూ దిట్ట

విదేశీ కరెన్సీని ఆర్జించి పెట్టే ఆక్వా సాగుపైనా మునీంద్రరావు తన దైన ముద్ర వేసుకున్నారు. పదేళ్లుగా ఆక్వాసాగులో అనేక సత్ఫలితాలు సాధించారు.

పాలదిగుబడితో నిమిత్తం లేకుండా అన్ని రకాల పశువులను పెంచుతారు. సుమారు 50 పశువుల వరకు ఈయన కొట్టంలో దర్శనమిస్తుంటాయి. వాటి నిర్వహణకు రూ.25వేల ఖర్చుతో నాణ్యమైన దాణా, పచ్చిగడ్డి అందిస్తూ ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా పెంచుతున్నారు.

రాజకీయ నేపథ్యం

మునీంద్రరావు ఎంపీటీసీ సభ్యుడిగా, ఆయన భార్య వరలక్ష్మి సర్పంచ్‌గా పనిచేశారు. పగలంతా వ్యవసాయ పనులు, రాజకీయాలతో తలమునకలయ్యే ఈయన రాత్రివేళ ఆక్వా సాగుకు కేటాయిస్తారు.


కొండరెడ్ల కుగ్రామం కోపిరిమెట్ట

గిరి శిఖరం వారి ఆవాసం
జీవనం దుర్భరం

తరాలు మారినా కొండరెడ్ల తల రాతలు మారడం లేదు. హైటెక్ యుగంలో కూడా బాహ్య ప్రపంచానికి దూరంగా జీవిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొండలు, గుట్టలను దాటి వారి దరికి చేరడం లేదంటే అతిశయోక్తి కాదు. అడవి దుంపలు, పోడు వ్యవసాయం జీవనాధారంగా బతికే కొండరెడ్లు అనేక సమస్యలతో కొండలపైన కునారిల్లుతున్నారు. తాగునీరు, విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు వారికి నేటికీ గగన కుసుమమే.

– కూనవరం

- కందమూలాలే జీవనాధారం
- మౌలిక వసతులు మృగ్యం
- గిరి తెగల్లో దిగువ స్థానం
- మూఢ నమ్మకాలతో కునారిల్లుతున్న గ్రామాలు
- తరాలు మారినా మారని కొండరెడ్ల తలరాతలు

బతుకు చిత్రం

ఆదిమ గిరిజన తెగల్లో అట్టడుగు వర్గానికి (ప్రిమిటివ్) చెందిన కొండరెడ్ల జనాభా నాలుగు విలీన మండలాల్లో 9,127 పైచిలుకు ఉంది. 2672 కొండరెడ్ల కుటుంబాలు 65 ఆవాసాల్లో దుర్భర జీవనం గడుపుతున్నారు. కారుమానుకొండ, నల్లమామిడిగొంది, పులుసుమామిడిగొంది, చింతగండి, గబ్బిలాల గొంది, టేకులొద్ది, కోపిరిమెట్ట, కళింగమిద్ది, బాయిబొక్క, చల్లకవ్వం, వేగేసిగండి, కూటూరుగట్టు, ముల్లూరు గట్టు, విద్యానగం తదితర గ్రామాల్లో కొండరెడ్లు నివసిస్తున్నారు. ఆచార వ్యవహారాలు గిరిజనుల కంటే ఎంతో భిన్నంగా ఉంటాయి. కొండలు దిగితే తల్లివంటి ప్రకృతి ఒడిని విడిచినట్టేనని, జనస్రవంతిలోకి వస్తే మైల పడతామని, జబ్బుపడితే తప్పు చేశామని, పంటలు పండకుంటే దేవుడికి కోపం వచ్చిందని కొండరెడ్లు లోలోపలే మథన పడుతుంటారు. మూఢనమ్మకాలకు కొండరెడ్ల కుగ్రామాలు పెట్టింది పేరు. వీరి సాంప్రదాయాల్లో కీడుపాక ఎంతో కీలకమైంది. కొండలపై వున్న కొండరెడ్ల తెగకు చెందిన కోపిరిమెట్ట గ్రామం గురించిన విశేషాలు ఇవి.


చెలమ నీరు తోడుకుంటున్న కొండరెడ్డి మహిళ


పండిన కొండజొన్నను భద్రపరిచారిలా..

గ్రామం శివారులో కీడుపాక..

కొండరెడ్ల సాంప్రదాయాల్లో కీడుపాక ఎంతో కీలకమైంది. గర్భిణి ప్రసవించిన అనంతరమే కీడుపాకలో (మైల పడిందని) ఉంచుతారు. ఆచార వ్యవహారాల్లో భాగంగా నెలల పాటు కీడుపాకలో ఉంటే సకలదోషాలు హరిస్తాయని కొండరెడ్లు బలంగా నమ్ముతారు. రజస్వల సమయంలో అలాంటిదే మరో పాక నిర్మించి అందులో మూడు వారాలు ఉంచుతారు. ఆ సమయంలో కీడుపాక పరిసర ప్రాంతానికి పురుషులు వెళ్లకూడదు. అలావెళ్లితే పెద్ద నేరంగా పరిగణిస్తారు. నెలసరి సమయంలో ఆ మహిళను మూడు రోజుల పాటు కీడుపాకకే పరిమితం చేస్తారు. ఊరు శివారున ఇంటిని పోలిన చిన్నపాక నిర్మించి చుట్టూ తడికతో మూసివేస్తారు. దానినే కీడుపాక అంటారు. అందులో ఉన్నన్ని రోజులు ఆమెకు ప్లేటు, గ్లాస్, బక్కెట్ ప్రత్యేకంగా ఉంచుతారు. ఉదయం, సాయత్రం ఎవరో ఒకరు వెళ్లి ఆమెకు భోజనం తీసుకువెళ్లి అక్కడున్న ప్లేట్‌లో పెట్టి వస్తారు. అటువైపుగా ఎవరూ వెళ్లడానికి వీల్లేదు. ఇటీవల ఈ విధానంలో కొంత మార్పువచ్చింది.


గబ్బిలాలగొంది గ్రామవాసులు

అడవి దుంపలు, ఆకులు,అలములే పంచ భక్ష్య భోజనం

కొండరెడ్లు ఆకులు అలములు, అడవి దుంపలు, కంద మూలాలే ఆహారంగా భుజిస్తారు. పోడు నరికి కొండ జొన్న పండిస్తారు. ఏ యేటికాయేడు వేర్వేరు చోట్ల పోడునరికి జొన్న సాగు చేస్తుంటారు. అంతేగాని ఎప్పుడూ ఒకచోట పోడు నరికి సాగుచేయడం వారికి ఇష్టముండదు. తేనెతో పాటు అటవీ ఉత్పత్తులు సేకరించి సంతల్లో విక్రయిస్తారు. వెదురుతో చేటలు, బుట్టలు అల్లుతారు. గతంలో వీరు తయారు చేసిన తట్టలను ఐటీడీఏ సింగరేణి కాలరీస్‌కు విక్రయించి కొండరెడ్లకు ఆదాయ వనరులు సమకూర్చేది. రెండు దశాబ్దాలుగా సింగరేణి మార్కెటింగ్‌కు ఐటీడీఏ మంగళం పాడటంతో కొండరెడ్లు తయారుచేసిన వెదురు ఉత్పత్తులు వారే సంతల్లో అమ్ముకుంటూ నానా అవస్థలు పడుతున్నారు.

చేపల వేటంటే ప్రీతి..

కొండరెడ్లు చేపల వేటకు మైళ్ల కొద్ది నడిచి వెళ్లతారు. గిరిజనులు చెరువుల్లో వలలు, చిక్కం ద్వారా చేపల వేట సాగిస్తుంటే, కొండరెడ్లు మాత్రం నదుల వెంబడి పొడవాటి చువ్వలకు గాలాలు అమర్చి ద్వారా చేపల వేట సాగిస్తుంటారు. వేట ద్వారా లభించిన చేపలను గిరిజనులు ఊరంతా పంచుకోగా కొండరెడ్లు మాత్రం ఎవరికి దొరికిన చేపలను వారే ఇంటికి తెచ్చుకుంటారు. చేపల వేటకు వెళ్లిన కొండరెడ్లు నదుల్లో గల్లంతైన సందర్భాలు అనేకం.

పండుగలు, పెళ్లిళ్లలో సందడే సందడి...

కొండరెడ్లు గిరిజనుల మాదిరిగానే పచ్చ పండుగ నిర్వహిస్తారు. జొన్నచల్లే సమయంలో పచ్చపండుగ నిర్వహించి కులదైవానికి మొక్కులు సమర్పిస్తారు. అనంతరం చిక్కుడుకాయల పండుగ, మామిడికాయల పండుగ చేస్తారు. ఆయా కాలాల్లో పండుగ చేసే వరకు చిక్కుళ్లు గాని, మామిడి కాయలను గానీ ఎవరు కోసినా సహించరు. అలాగే పెద్దలు కుదిర్చిన సంబంధాలనే ఇష్టపడతారు. పెళ్లి తంతు ఒక రోజుతోనే ముగుస్తుంది. పెళ్లి సందడిలో కొమ్ముబొల్లి, కాలిగవ్వల సవ్వడితో నృత్యం చేస్తారు.



గిరిజన సాంప్రదాయ పద్ధతిలో ఉన్న కొండరెడ్డి మహిళలు. (అంతరచిత్రం) కీడుపాక ముందు ఉన్న బాలింత

ప్రభుత్వ పథకాలు ఉత్తిమాటే..

ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొండరెడ్ల దరిచేరడం లేదు. అర్హత కలిగిన కొండరెడ్లకు నేటికీ పింఛన్ అందడంలేదు. వ్యవసాయ పనిముట్లు గాని, విత్తనాలుగాని వారి దరిచేరవు. ట్రైకార్ రుణాలు అంటే ఏమిటో కొండరెడ్లకు తెలియదు. జాబ్‌కార్డులు లేని కొండరెడ్లు అనేక మంది ఉన్నారంటే అతిశయోక్తికాదు. ఐదారేళ్లకు ఒకసారి కొండరెడ్లకు ఐటీడీఏ మేకలు, గొర్రెల యూనిట్లను పంపిణీ చేసినా వాటిపై వెటరినరీ సిబ్బంది అజమాయిషీ లేకపోవడంతో రకరకాల వ్యాధులుసోకి కొద్ది కాలానికే అవి మృత్యువాత పడుతున్నాయి. విభజన అనంతరం కొండరెడ్ల సంక్షేమం గురించి పట్టించుకున్న నాథుడే లేడంటే ఆశ్చర్యం వేయకమానదు.


పౌష్టికాహార లోపంతో కునారిల్లుతున్న బాల్యం

శిశుమరణాలు అధికం..

కొండరెడ్లలో జనాభా పెరుగుదల అంతగాలేదు. వాళ్లలో శిశుమరణాలు అధికం. పౌష్టిక ఆహార లోపం, రక్తహీనత, మలేరియా వంటి వ్యాధులు వారి వెన్నంటే ఉంటాయి. వాగులు, తోగులలో నిల్వ ఉన్న నీరే వారికి తాగునీరు. క్లోరినేషన్ లేకపోవడం వల్ల ఆయా కలుషిత నీరు తాగి అనారోగ్యానికి గురవుతుంటారు. పిల్లల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కొద్దిపాటి జబ్బుచేసినా తాయత్తులు, మంత్రాలతో ముడిపెట్టి ప్రాణం మీదకు తెచ్చుకుంటారు.

సామాజిక ప్రయోజనమే నాటకం లక్ష్యం

నటనం

- బుల్లితెర ప్రభంజనంలో ఎదురీత
- ఉనికి కాపాడుకునే దిశగా రంగస్థలం
- విశేష కృషి చేస్తున్న శ్రీనివాస కళామండలి

మంచికి చెడుకి మధ్య జరిగే సంఘర్షణను తెలియజేస్తూ చివరికి మంచికే విజయం లభిస్తుందని సందేశం ఇస్తూ నైతిక విలువలు పెంపొందించి, సన్మార్గంలో పయనింపజేసే ఉత్తమ ప్రయోజనం కోసం పుట్టిన ప్రక్రియే నాటకం

యానాం : నాటకం ప్రజలను రంజింపజేసే సాధనం. ఎంతోమంది రచయితలు, నటులు, దర్శకులు తెలుగు నాటకరంగ అభివృద్ధికి విశేష కృషి చేశారు. నేడు ఆ పరిస్థితి లేదు. కేబుల్ టీవీ రాకతో రంగస్థల నాటకాలకు ఆదరణ తగ్గింది. సాంఘిక, పౌరాణిక, జానపద నాటకాలు ఎన్నో ప్రజలను శతాబ్దాలపాటు ఉర్రూతలూగించాయి. ఆ ప్రస్థానాన్ని కొనసాగించడమే లక్ష్యంగా ఎన్నో నాటక సంస్థలు పుట్టుకొచ్చాయి. సుమారు 50 ఏళ్లకు పైగా నాటకరంగ చరిత్ర వున్న యానాంలోని కనకాలపేట గ్రామం నుంచి వందలాది మంది రంగస్థల నటులు తయారయ్యారంటే అతిశయోక్తి కాదు. 1978 సంవత్సరంలో కార్తీక దీపారాధన మహోత్సవం సందర్భంగా ఇక్కడి యువకులు ప్రదర్శించిన మొట్టమొదటి నాటకం పూలరంగడు. అది మొదలు స్థానిక కళాకారులు కోన అప్పారావు, యాళ్ల లక్ష్మణరావు, కనకాల సూర్యనారాయణ, బెండా రంగారావు, కాటంశెట్టి త్రిమూర్తులు జక్కపు సత్తిబాబు హంసాని రామలక్ష్మణుడు, తోట భైరవస్వామి, జక్కపు భైరవస్వామి, కొమ్మిరెడ్డి భద్రరావు వంటి అగ్రకళాకారులు ఎందరో ఎన్నో నాటకాలు ప్రదర్శించారు. ఆ విధంగా మొట్టమొదటిగా శ్రీనివాసా కళామండలిని ఇక్కడ స్థాపించారు. పూల రంగడులో ప్రతినాయక పాత్రలో కోనఅప్పారావు, కథానాయకుడిగా యాళ్ల లక్ష్మణమూర్తి నటనలో జీవించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. తదనంతరం షిరిడిసాయి కళామండలి స్థాపించి పౌరాణిక నాటకాలు ప్రదర్శించేవారు. శ్రీరాముడుపాత్రలో కోన అప్పారావు, ఆంజనేయుడు పాత్రలో నామాడి అప్పారావు, లక్ష్మణుడు పాత్రలో జక్కల సత్తిబాబు, శత్రుఘ్నుడి పాత్రలో కోన సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆకట్టుకున్నారు. రామాంజనేయ యుద్ధాన్ని జిల్లాలో సుమారు 50 ప్రదర్శనలిచ్చామని కోన అప్పారావు వివరించారు. షిరిడిసాయిబాబా మహాత్మ్యం కనకాలపేటగ్రామ కళాకారులుచే 55 ప్రదర్శనలిచ్చామని 100 ప్రదర్శనలు చేయాలన్నది లక్ష్యమని ఆయన తెలిపారు. వీటికి బి ఉమాశంకర్ రచయితగా వుండేవారని తెలిపారు. అలాగే నాగభూషణం ప్రదర్శించిన రక్తకన్నీరు నాటకాన్ని వస్తువుగా తీసుకుని నుదుటిరాత అనే నాటకం బహుళప్రాచుర్యం పొందిందని చెప్పారు.

మా తెలుగుతల్లికి మల్లెపూదండ : తెలుగు సాహిత్యాభివృద్ధికి పాటుపడిన వారి గూర్చి తెలుగు వారికందరికీ తెలియజేయాలనే లక్ష్యంతో మా తెలుగు తల్లికి మల్లెపూదండ అనే నాటకాన్ని 72 మంది కళాకారులచే రంగస్థలంపై వేయడం జీవితంలో మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందని తెలిపారు. జానపదాలు తెరమరుగవకుండా గారడి ఆర్ట్స్ అకాడమీని స్థాపించి దాని ద్వారా కోలాటం, గారడి, గరగన్న నృత్యం, ఆలాగే పుదుచ్చేరి, మాహే, కారైకల్‌కు చెందిన 150 మంది కళాకారులను ఒకే వేదికపై అప్పటి రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ ఎదుట ఢిల్లీ గణతంత్ర ఉత్సవాలలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఇంకా తానా,ఆటా వంటి అమెరికా సంస్థల్లో నాటకాలు వేయడానికి అనేక వ్యయప్రయాసలు పడ్డామని ఆర్థికంగా చేయూత నిచ్చేవారు ప్రస్తుతం కరువయ్యారని అన్నారు. ప్రముఖనటుడు కనకాల దేవదాసు లాంటి కళాకారులు ఈ గ్రామానికి చెందినవారు కావడం గమనార్హం.


రామాంజనేయ యుద్ధం నాటకంలో సన్నివేశం


భువనవిజయంలో సన్నివేశం